

# చైతన్యరథం



సమాజమే దేవాలయం. ప్రజలే దేవుళ్ళు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER


**Voice of the leader**

మన ప్రభుత్వం వస్తే రాష్ట్ర రాజధానిపై నెలకొన్న సందిగ్ధతను తొలగించి దేశంలోని మహానగరాల జాబితాల్లోకి రాజధానిని తీసుకెళతాం. నిలిచిపోయిన రాజధాని పనులను శరవేగంగా ముందుకు తీసుకెళతాం. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చి సంపద సృష్టిస్తాం. రాజధానికి భూములు ఇచ్చిన రైతులకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తాం. మూడు రాజధానుల అంశాన్ని అడ్డుపెట్టి అమాయక ప్రజలపై వైసీపీ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేస్తాం.

\- నారా చంద్రబాబునాయుడు

27 నుంచి ఆరోగ్యశ్రీ సేవలు ఆపేస్తాం

జగన్ ప్రభుత్వానికి నెట్‌వర్క్ ఆసుపత్రుల హెచ్చరిక

2

టీడీపీతో నియోజకవర్గ స్థాయి కార్యాచరణకు జనసేన ఇన్చార్జుల నియామకం

2

# సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా..

## టీడీపీ, జనసేన చర్చలు ఆ దిశగా..!

- మేనిఫెస్టో కమిటీ తొలిభేటీలో పలు అంశాలపై లోతైన చర్చలు
- 11 అంశాలతో ఉమ్మడి మినీ మేనిఫెస్టో కసరత్తు
- మహాశక్తి పథకంతో మహిళలకు ఆర్థిక భరోసా
- సమాజంలో అసమానతల తొలగింపు, ఆర్థిక వ్యవస్థ బలోపేతం
- యువతకు ఉపాధి, సాగుకు సాయం
- అన్ని వర్గాలకూ మేలు చేసేలా ప్రతిపాదనలు

2



## వైకాపా సైకోలను తరిమికొట్టే రోజులు దగ్గర్లోనే: లోకేష్



అమరావతి: కొలిమిగుండ్లలో తెలుగు యువత అధికార ప్రతినిధి మంద విజయ్‌గోపాల్‌పై వైకాపా మూకల దాడిని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తీవ్రంగా ఖండించారు. వైకాపా వాళ్లు దాడి చేస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారని ఎక్స్ వేదికగా లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయ్‌గోపాల్‌పై వైకాపా సైకోల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. మా విజయ్ గోపాల్ ని చెప్పులతో కొట్టిన ప్రతి ఒక్క వైకాపా సైకోని అవే చెప్పులతో ప్రజలు తరిమి తరిమి కొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయి. పాలక పార్టీ ఫ్యాక్షనిస్టుల కంటే ఘోరంగా దాడులు చేస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారు? బాధితులపై రివర్స్ కేసులు బనాయించడం సిగ్గుచేటని లోకేష్ విమర్శించారు.

## ఇసుకలో దోచుకున్నదంతా కక్కిస్తాం: ఆనందబాబు

- ఇసుకలో రూ. 50 వేల రూపాయల కుంభకోణం
- ఈ దోపిడీలో గనులశాఖ డైరెక్టర్ వెంకటరామిరెడ్డి వాటా ఎంత?
- దోపిడీని బయటపెడితే చంద్రబాబుపై ఎదురు కేసులా?
- గత క్యాబినెట్ నిర్ణయాలను తప్పుబట్టే అధికారం వెంకటరామిరెడ్డికి ఎక్కడిది?
- ప్రస్తుతం రహస్యంగా నడిపిన టెండర్లు మరో భారీ స్కామ్



3

## ప్రవీణ్‌కుమార్ రెడ్డి అరెస్టు అక్రమం

**తప్పుడు కేసులో ఇరికించారన్న లోకేష్**

అమరావతి: కడప జిల్లా ప్రొద్దుటూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ జీవీ ప్రవీణ్‌కుమార్ రెడ్డిని తప్పుడు కేసులో ఇరికించి, అక్రమ అరెస్టు చేయడాన్ని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తీవ్రంగా ఖండించారు. కక్షసాధింపులో భాగంగానే ప్రవీణ్ కుమార్ రెడ్డి పై హత్యాయత్నం కేసు నమోదు చేసారన్నారు. ఇదే ప్రొద్దుటూరులో టీడీపీ బీసీ నేత నందం సుబ్బయ్యని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అత్యంత దారుణంగా చంపిస్తే కేసు లేదన్నారు. సుబ్బయ్యని చంపించింది ఎమ్మెల్యే బావమరిది బంగారు రెడ్డి అని పోలీసులకి తెలిసినా ఎలాంటి చర్యలూ తీసుకోలేదని దుయ్యబట్టారు.

# హైదరాబాద్‌లో భారీ అగ్ని ప్రమాదం



## 9 మంది మృతి • మరో 21 మందికి అస్వస్థత

హైదరాబాద్: హైదరాబాద్‌లోని నాంపల్లిలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. బజార్‌ఘాట్‌లోని ఒక భవనం గ్రౌండ్ ఫ్లోర్‌లో సోమవారం ఉదయం మంటలు చెలరేగి నాలుగు అంతస్తులకు వ్యాపించాయి. ఈ ప్రమాదంలో దట్టమైన పొగ తీవ్రతతో ఊపిరాడక 9 మంది మృతిచెందారు. మృతుల్లో నాలుగు రోజుల పసికందుతో పాటు ఇద్దరు మహిళలు ఉన్నారు. ఘటనాస్థలికి నాలుగు ఫైరింజన్లతో అగ్నిమాపక సిబ్బంది చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.

భవనంలోని గ్రౌండ్‌ఫ్లోర్‌లో గ్యారేజ్ ఉండటంతో కారు రిపేర్ చేస్తుండగా మంటలు వచ్చాయి. అదే సమయంలో అక్కడ డీజిల్, కెమికల్ డ్రమ్ములు ఉండటం... వాటికి మంటలు అంటుకోవడంతో ప్రమాద తీవ్రత పెరిగింది. దీంతో పక్కనే అపార్ట్‌మెంట్లలో ఉంటున్నవారు భయాందోళనలకు గురయ్యారు.

\- మిగతా 3లో..

# సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా..

## టీడీపీ, జనసేన చర్చలు ఆ దిశగా..!




అమరావతి: సంక్షేమంతో కూడిన అభివృద్ధే ప్రధాన అజెండాగా టీడీపీ-జనసేన ముందుకు సాగనున్నాయి. టీడీపీ జాతీయ కార్యాలయంలో సోమవారం జరిగిన రెండు పార్టీల మేనిఫెస్టో కమిటీ తొలి భేటీలో ఈ మేరకు చర్చ జరిగింది. సమావేశంలో జనసేన ప్రతిపాదించిన ఐదు అంశాలను చేరుస్తూ 11 అంశాలతో మినీ మేనిఫెస్టో రూపొందించారు.సమావేశంలో టీడీపీ నుండి యనమల రామకృష్ణుడు, పర్చూరి అశోక్‌బాబు, కొమ్మారెడ్డి పట్టాభిరామ్‌లు పాల్గొనగా.. జనసేన తరపున ముత్తా శశిధర్, డీ వరప్రసాద్, ప్రొఫెసర్ కే శరత్ కుమార్‌లు పాల్గొన్నారు. సమావేశం అనంతరం రెండు పార్టీలనేతలు కలిసి విలేకరులతో మాట్లాడారు. తెలుగుదేశం - జనసేన ఉమ్మడి మేనిఫెస్టో అంటే తప్పని సరిగా అమలవుతుందన్న నమ్మకం ప్రజల్లో ఉందని ఇరు పార్టీల నేతలు అభిప్రాయపడ్డారు. ఉపాధి కల్పించే పథకాల ద్వారా యువతకు నమ్మకం కలిగించి ధైర్యం చెప్పే అంశాలను మినీ మేనిఫెస్టోలో ప్రతిపాదిందామన్నారు. ఈ సందర్భంగా యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ... ఇది కేవలం ప్రాథమిక సమావేశం మాత్రమే అన్నారు. గతంలో 'బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ' పేరుతో టీడీపీ మినీ మేనిఫెస్టో విడుదల చేసింది. ఇందులో సూపర్ సిక్స్ అనేదానిపై ప్రచారం చేస్తున్నాం. అనంతరం టీడీపీ, జనసేన పొత్తు కుదిరింది. రాజమండ్రిలో పవన్, లోకేష్‌లు హాజరుకాగా జాయింట్ యాక్షన్ కమిటీ తొలి సమావేశం జరిగింది. ఆ సమావేశంలో ఉమ్మడి మేనిఫెస్టో ఉండాలని నిర్ణయించారు. ఉమ్మడి మేనిఫెస్టో కోసం ఏర్పాటైన కమిటీలో రెండు పార్టీలకు సంబంధించిన ఆరుగురిని ఎంపిక చేశారు. గతంలో టీడీపీ మినీ మేనిఫెస్టో ప్రకటించగా. జనసేన కూడా కొన్ని ప్రతిపాదనలు ఇస్తామని చెప్పింది. అవి కూడా కలిపితే బాగుంటుందని అనుకున్నాం. టీడీపీ ప్రతిపాదించిన 6 అంశాలు, జనసేన ప్రతిపాదించిన 5అంశాలు.. కలిపి ముసాయిదా మినీ మేనిఫెస్టోగా తయారు చేశాం. దీనిని అధినేతల ఆమోదానికి పంపిస్తాము. ఇందులోని ప్రతిపాదనలు చాలావరకు ప్రజలకు ప్రయోజనం చేకూర్చేవే. సమాజంలో అసమానతలు తొలగాలనేదే ఈ మినీ మేనిఫెస్టో ఉద్దేశం. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లలా ఉమ్మడి మేనిఫెస్టో రూపకల్పన చేస్తామని యనమల చెప్పారు. ఆర్థిక వ్యవస్థ బాగుపడాలని, రైతులకు మేలు జరగాలని, అన్ని రంగాల్లో ప్రజలు మహాశక్తివంతులవ్వాలని భావిస్తున్నామన్నారు.

**జనసేన తరపున ముత్తా శశిధర్ మాట్లాడుతూ...**

మంచి వాతావరణంలో టీడీపీ-జనసేన మేనిఫెస్టో కమిటీ సమావేశం జరిగింది. వైనాట్ 175 అంటూ జగన్ రెడ్డి చెప్తుంటే.. ప్రజలు ఎందుకు వైసీపీకి 151 సీట్లు ఇచ్చామా అని నవ్వుకుంటున్నారు. ఎన్నికల హామీలను అమలు చేయకుండానే మొత్తం అమలు చేశామని ప్రజలను మోసగించడమే కాకుండా మేనిఫెస్టో విధానాన్నే అపహాస్యం చేస్తున్నారు. మహానాడులో టీడీపీ ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలతో పాటు గత నాలుగు సంవత్సరాలుగా జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రజా పోరాటాల్లో పాల్గొన్న సమయాల్లో కొన్ని వర్గాల నుంచి, వైసీపీ ప్రభుత్వంలో నష్టపోయిన బాధితులు, పేదల ప్రజల నుంచి వచ్చిన వినతుల మేరకు జనసేన పార్టీ కూడా ఆరు ప్రతిపాదనలు కమిటీ ముందుంచింది. సంపన్న ఆంధ్రప్రదేశ్, అమరావతే రాజధాని, ఉచిత ఇసుక ద్వారా భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కల్పించడం.. పేదలకు ఇళ్లు నిర్మించడం, జనసేన సౌభాగ్యపథం ద్వారా నిరుద్యోగ యువతను పారిశ్రామిక వేత్తలుగా తయారు చేసి ఎక్కడికక్కడ ఉద్యోగాలు కల్పించడం, వ్యవసాయాన్ని భాగ్యపథంగా తీసుకెళ్లడం ద్వారా రైతులు, కౌలు రైతుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చడం, మన ఆంధ్రప్రదేశ్-మన ఉద్యోగాలు అనే ఆరు ప్రతిపాదనల్ని ఉమ్మడి మేనిఫెస్టో కమిటీలో వివరించాము. మేం ప్రతిపాదించిన కొన్ని అంశాలు టీడీపీ ప్రతిపాదించిన అంశాల్లోనూ ఉన్నాయి.

రాష్ట్రంలో ఎంతో మంది యువత ఉద్యోగాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వైసీపీ ప్రభుత్వ విధానాల వల్ల అన్ని వర్గాల కార్మికులు ఉపాధి కోల్పోయారు. యువతకు ఉపాధి కల్పించడమే ధ్యేయంగా జనసేన-టీడీపీ ముందుకు సాగుతాయి. రణభేరి సమావేశాల్లో, వారాహి యాత్రలో పవన్ కల్యాణ్ యువతకు కొన్ని హామీలు ఇచ్చారు. వారిని పారిశ్రామిక వేత్తలుగా తయారు చేస్తానన్నారు. పలు ప్రాంతాల్లో పరిశ్రామిక వాడలను అభివృద్ధి చేస్తామని చెప్పారు. విశాఖ ప్రాంతంలో పారిశ్రామికవాడలు, ఉమ్మడి గోదావరి జిల్లాల్లో పర్యాటక రంగ అభివృద్ధిని పెంపొందించడం, ఆక్వా కల్చర్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను నెలకొల్పుతామన్నారు. తిరుపతి ప్రాంతాన్ని ఐటీ హబ్‌గా చేసి రాష్ట్రంలోని యువతకు నమ్మకం కలిగించే విధంగా కార్యక్రమాలు సిద్ధం చేశాము. వీటిని మా పార్టీ నేతలు పవన్ కల్యాణ్, నాదెండ్ల మనోహర్‌కి పంపిస్తాము. రానున్న రోజుల్లో టీడీపీ-జనసేన ఉమ్మడి మేనిఫెస్టోను తయారు చేసి ప్రజలకు నమ్మకం కలిగిస్తాం. రాష్ట్రంలో యువత బంగారు భవిష్యత్తుకు ధైర్యం చెప్పబోతున్నాం. అన్ని సామాజిక వర్గాలను, కలుపుకొని అందరికీ చేయూతనిచ్చే విధంగా టీడీపీ-జనసేన మేనిఫెస్టో రూపొందిస్తామని శశిధర్ చెప్పారు.

# డిప్యూటీ సీఎం నారాయణ స్వామికి జలక్

## టిడిపిలో చేరిన 35 దళిత కుటుంబాలు



చిత్తూరు (చైతన్య రథం): కార్వేటి నగరం మండలం డిప్యూటీ సీఎం నారాయణస్వామి సొంత పంచాయతీ అయిన అన్నూరులో వైసీపీకి చెందిన 30 దళిత కుటుంబాలు ఆదివారం టీడీపీలో చేరాయి. అన్నూరు పంచాయతీ మి దళితవాడలో ఇంటింటికి థామస్ కార్యక్రమాన్ని ఆదివారం జీడీ నెల్లూరు నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి డాక్టర్ థామస్ నిర్వహించారు. ఈ సందర్భంగా వీరంతా టీడీపీలో చేరారు. డిప్యూటీ సీఎం సొంత పంచాయతీలో ఎటు చూసినా గుడిసెలు కనబడుతున్నాయని, ఎక్కడ కూడా అభివృద్ధి కనపడటం లేదని థామస్ విమర్శించారు. దళితవాడలో పేదలకు ఇళ్లు ఇవ్వని డిప్యూటీ సీఎం ఎందుకని విమర్శించారు. రాబోవు ఎన్నికల్లో టీడీపీకి ఓట్లువేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి జనార్ధన్ రాజు, చిత్తూరు పార్లమెంటరీ నియోజకవర్గం తెలుగు మహిళ అధ్యక్షురాలు అరుణ, ఎస్ఆర్పురం మండల పార్టీ అధ్యక్షుడు జయశంకర్ నాయుడు, మండల టీడీపీ అధ్యక్షుడు చెంగల్రాయల్, ప్రధాన కార్యదర్శి రాజేంద్రరెడ్డి, చిత్తూరు పార్లమెంటరీ నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షుడు నాగేశ్వరరాజు తదితరులు పాల్గొన్నారు

# 27 నుంచి ఆరోగ్యశ్రీ సేవలు ఆపేస్తాం

## జగన్ ప్రభుత్వానికి నెట్‌వర్క్ ఆసుపత్రుల హెచ్చరిక

అమరావతి: బకాయిలు చెల్లించకపోతే ఆరోగ్యశ్రీ వైద్య సేవలు నిలిపివేస్తామని జగన్ ప్రభుత్వానికి నెట్‌వర్క్ ఆసుపత్రులు హెచ్చరిక జారీ చేశాయి. బకాయిల చెల్లింపునకు ఈ నెల 27 నుంచి ఆరోగ్యశ్రీ క్రింద వైద్యసేవలు నిలిపివేస్తామని హాస్పిటల్స్ తేల్చిచెప్పాయి. రూ.1000 కోట్ల బకాయిలు చెల్లించలేదని ఆసుపత్రులు పేర్కొన్నాయి. ఈ మేరకు వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి ఆసుపత్రులు సోమవారం లేఖ రాశాయి. వివిధ సేవలకు చెల్లించే మొత్తాన్ని పెంచకపోవడం పట్ల హాస్పిటల్స్ అసంతృప్తిగా ఉన్నాయి. గతంలో పెంచుతామని హామీ ఇచ్చి అమలు చేయలేదని ఆరోగ్యశ్రీ ఆసుపత్రుల యాజమాన్యం చెబుతోంది. తమకు మొత్తం బకాయిలు చెల్లించకపోతే సేవలు నిలిపివేయడం మినహా మరో మార్గం లేదని లేఖలో యాజమాన్యాలు స్పష్టం చేశాయి.

# జగనాసురుడి పాలన అంతమొందాలి

## యర్లగడ్డ వెంకట్రావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు



గన్నవరం (చైతన్యరథం): గన్నవరం టీడీపీ ఇన్‌ఛార్జ్ యర్లగడ్డ వెంకట్రావు అధ్వర్యంలో తెలుగుదేశంపార్టీ తలపెట్టిన యాగం సోమవారం పూర్ణాహుతితో ముగిసింది. రాష్ట్రంలో జగనాసురుడి పాలన అంతమొంది.. చంద్రబాబు నేతృత్వంలో మళ్లీ ఏపీ అభివృద్ధి దిశగా సాగాలని యాగం తలపెట్టినట్లు తెలుగుదేశం నేతలు తెలిపారు. చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి కావాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని, అక్రమ కేసుల నుంచి విముక్తి కలగాలని విజయవాడ నగర శివారులోని యార్లగడ్డ గ్రాండియర్లో నిర్వహించిన యాగం సోమవారం పూర్ణాహుతితో ముగిసింది. గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ యార్లగడ్డ వెంకట్రావు నేతృత్వంలో చండీ హోమం, సుదర్శన లక్ష్మీనరసింహ, రాజశ్యామలయాగాలను మూడు రోజుల పాటు నిర్వహించారు. నేపాలుకు చెందిన రుత్వికులతోపాటు వేదపండితులు ఈయాగాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన ముఖ్య నేతలు, కార్యకర్తలు పాల్గొని.. వేదపండితుల ఆశీస్సులు తీసుకున్నారు. యాగం అనంతరం రక్షను చంద్రబాబు వద్దకు తీసుకెళ్లి ఆయనకు కట్టి.. ఆశీర్వచనాలు అందిస్తామని పండితులు తెలిపారు. ఈ కార్యక్రయానికి పలువురు టీడీపీ నేతలు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# టీడీపీతో నియోజకవర్గ స్థాయి కార్యాచరణకు

## జనసేన ఇన్చార్జుల నియామకం

అమరావతి: జనసేన-టీడీపీ పొత్తుకార్యాచరణలో భాగంగా నియోజకవర్గ స్థాయిలో చేపట్టే సమావేశాలు, ఉమ్మడి కార్యక్రమాల నిర్వహణకు జనసేన తరఫున ఇన్చార్జులను నియమించారు. ఈ నియామకాలకు జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఆమోదం తెలిపారు.

ఈ ఇన్చార్జులను 'పాయింట్ ఆఫ్ కాంటాక్ట్' లుగా పరిగణిస్తారు. టీడీపీతో జనసేన సమావేశాలు, ఇరు పార్టీలు ఉమ్మడిగా నిర్వహించే కార్యక్రమాలను సమన్వయ పరచడం వీరి విధి. మంగళవారం నుంచి మూడ్రోజుల పాటు రాష్ట్రంలో జనసేన-టీడీపీ ఆత్మీయ సమావేశాలు నిర్వహించనున్నారు.

జనసేన-టీడీపీ సమన్వయ కమిటీ నిర్ణయించిన అజెండా మేరకు పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో ఏం చేయాలన్నది తాజాగా నియమితులైన ఇన్చార్జులు ఆత్మీయ సమావేశాల్లో వివరించనున్నారు. ఈ నెల 17 నుంచి నియోజకవర్గ స్థాయిలో ఇంటింటికీ కార్యక్రమం చేపట్టనున్నారు.ఇందులోనూ ఇన్చార్జుల పాత్ర ఉంటుంది. ప్రజలను కలిసి భవిష్యత్తుకు గ్యారెంటీపై వివరించడం, ఓటరు జాబితాల పరిశీలన తదితర అంశాలను విజయవంతం చేసేందుకు వీరు కార్యాచరణ రూపొందిస్తారు.

# ఇసుకలో దోచుకున్నదంతా కక్కిస్తాం: ఆనందబాబు

- **ఇసుకలో రూ. 50 వేల రూపాయల కుంభకోణం**
- **ఈ దోపిడీలో గనులశాఖ డైరెక్టర్ వెంకటరామిరెడ్డి వాటా ఎంత?**
- **దోపిడీని బయటపెడితే చంద్రబాబుపై ఎదురు కేసులా?**
- **గత క్యాబినెట్ నిర్ణయాలను తప్పుబట్టే అధికారం వెంకటరామిరెడ్డికి ఎక్కడిది?**
- **ప్రస్తుతం రహస్యంగా నడిపిన టెండర్లు మరో భారీ స్కామ్**

అమరావతి: రాష్ట్రంలో జరుగుతున్న ఇసుక కుంభకోణంలో ఏపీ సీఎం జగన్ వాటా రూ.50వేల కోట్లయితే.. గనులశాఖ డైరెక్టర్ వెంకటరామిరెడ్డి వాటా ఎంత అని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబు ప్రశ్నించారు. ఇసుకలో దోచుకున్నదంతా కక్కిస్తామని స్పష్టం చేశారు. ఇసుక దొంగ వే బిల్లులతో రాష్ట్ర సంపదను కొల్లగొడుతున్నారంటూ ఆధారాలు బయటపెట్టారు. కలకత్తా నుంచి రహస్యంగా నడిపిన ఇసుక టెండర్ల విధానం మరో పెద్ద కుంభకోణమని పేర్కొన్నారు. సోమవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నక్కా ఆనంద బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో సామాన్యుడికి ఇసుక అందుబాటులో లేకుండా పోయిందన్నారు. మద్యం, ఇసుకను దోపిడీకి కీలక వనరులుగా జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు. రాష్ట్రంలో ఇసుక తవ్వకాల్లో అక్షరాలా 50వేల రూపాయల కుంభకోణం జరిగింది. జగన్ పాలన నాలుగున్నర సంవత్సరాల్లో ఒక సంవత్సరం పాటు రాష్ట్రంలో ఇసుక పాలసీ అనేదే లేకుండా నడిపారు. ఆ సంవత్సరంపాటు ముఖ్యమంత్రి, మంత్రులు, వైసీపీ ఎమ్మెల్యేలు, ఇతర అధికారులు అడ్డగోలుగా దోచుకున్నారు. భవన నిర్మాణ రంగాన్ని కుదేలు చేశారు. దాదాపు 45 లక్షల మంది భవన నిర్మాణ కార్మికుల పొట్ట కొట్టారు. భవన నిర్మాణ కార్మికులను ఆకలితో అలమంటించేలా చేశారు. సంవత్సరం తరువాత ఇసుక పాలసీ తెచ్చి జేపీ వెంచర్స్ అనే ఒక బినామీ కంపెనీని తెరపైకి తెచ్చారు. ఆ సంస్థను అడ్డం పెట్టుకుని అడ్డగోలుగా దోపిడీ చేశారు. జేపీ వెంచర్స్ మధ్యలో టర్న్ కీ అనే ఒక సబ్ కాంట్రాక్టు సంస్థను తీసుకొచ్చారు. ఆ సంస్థ కూడా కొంతకాలం సబ్ కాంట్రాక్టు నిర్వహించి పక్కకు తప్పుకుంది. ప్రభుత్వ పెద్దలు, మైనింగ్ డైరెక్టర్ గా ఉన్న వెంకట్ రెడ్డి, జగన్ ప్యాలెస్ సిబ్బంది.. ఏజెంట్లను పెట్టుకుని అడ్డగోలు ఇసుక దోపిడీకి తెరతీశారు. చంద్రబాబు హయాంలో 12 వందలకు వచ్చిన ట్రాక్టర్ ఇసుక ప్రస్తుతం రూ. 6 వేలు పెట్టి కొనాల్సివస్తోంది. ఇసుక కుంభకోణం డబ్బుతోనే వచ్చే ఎన్నికలకు వెళ్లాలని జగన్ చూస్తున్నాడని ఆనందబాబు విమర్శించారు.



### ఎన్‌జీటీ ఆదేశాలకూ వక్రభాష్యం

రాష్ట్రంలో ఇసుక తవ్వకాలన్నీ నిలిపివేయాలని మార్చి నెలలో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్‌జీటీ) ఆదేశాలు ఇచ్చింది. ఇసుక అనుమతుల్ని రద్దు చేసింది. స్టేట్ లెవల్ ఎన్విరాన్‌మెంట్ ఇంపాక్టు అసెస్మెంట్ అథారిటీ వాళ్లు కూడా అనుమతులన్నీ రద్దు చేశామని చెప్పారు. అన్ని ఆదేశాలనూ జగన్‌రెడ్డి తుంగలో తొక్కారు. సుప్రీం కోర్టు ఇచ్చిన, ఎన్‌జీటీ ఆదేశాలు చిత్తూరుకు మాత్రమే అంటూ మైనింగ్ డైరెక్టర్ వెంకట్ రెడ్డి వక్రభాష్యం పలికారు. జేపీ వెంచర్స్ కు ఇచ్చిన కాంట్రాక్టు మే నెల 12వ తేదీతో ముగిసింది. ఒప్పందం ముగిసి ఆరు నెలలౌతోంది. అయినా తవ్వకాలు సాగుతూనే ఉన్నాయి. ఇసుకలో రూ. 40 వేల కోట్లు దోచిన వైనాన్ని టీడీపీ అధినేత చంద్రబాబు గతంలోనే ఎండగడుతూ రాష్ట్ర ప్రజలకు ఇసుక దోపిడీ గురించి విడమరచి చెప్పారు. ఇసుకలో అడ్డగోలుగా దోచుకున్న కుంభకోణాన్ని మేము బయట పెడితే దానికి సమాధానం చెప్పలేదు. ప్రజల దృష్టి మరల్చేందుకు 9 సంవత్సరాల క్రితం అమలు చేసిన ఇసుక పాలసీపై అడ్డగోలుగా ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబుపై కేసులు పెట్టారు. డిప్యుటేషన్ మీద రాష్ట్రానికి వచ్చిన వెంకటరామిరెడ్డి, తెలుగుదేశం ఇచ్చిన ఉచిత ఇసుక విధానంలో అవినీతి అని ఫిర్యాదు చేశాడన్నారు. గత ప్రభుత్వ హయాంలో మంత్రివర్గ నిర్ణయాలు తప్పని చెప్పే అధికారం అయనకు ఎక్కడిది. ఇసుక అక్రమాల్లో తనకు భవిష్యత్తులో శిక్ష తప్పదనే ముందుగా ఓ ఫిర్యాదు పడేశాడు. గుండె ఆపరేషన్ వంకతో ఇంటినే కార్యాలయంలా మార్చుకున్న వెంకటరామిరెడ్డి రాష్ట్ర సంపదను కొల్లగొడుతున్నాడు. ఇసుక అక్రమాలు, బిల్లుల చెల్లింపులపై మా ప్రశ్నలకు సమాధానం చెప్పే ధైర్యం లేక తప్పించుకు తిరుగుతున్నాడు. మేం అధికారంలోకి వచ్చాక వెంకట్ రెడ్డి ఎక్కడున్నా బయటికి లాగుతాం. జేపీ వెంచర్స్ లేదు, టర్న్ కీ లేదు, అందరూ పారిపోయారు. జగన్మోహన్ రెడ్డి అండ్ కంపెనీ ఇసుక దోపిడీకి పాల్పడుతోంది. మైనింగ్ డైరెక్టర్ గా ఉన్న వెంకట్ రెడ్డికి దమ్ము, ధైర్యం ఉంటే ఏ విధానం ప్రకారం ఇసుక తవ్వకాలు సాగిస్తున్నారో ప్రజలకు వివరించాలి. వెంకటరామిరెడ్డే ఇసుక అక్రమ తవ్వకాల్లో కీలక వాటాదారు అని నక్కా అనంద్ బాబు ఆరోపించారు.

### వెంకట్ రెడ్డి సమాధానం చెప్పాలి

జిల్లా కలెక్టర్లు కూడా ఆలోచించాలి. ఇసుక పై వే బిల్లు కలెక్టర్ ఆఫీసు నుంచి రావాలి. ఇందులో కలెక్టర్ల భాగస్వామ్యం కూడా ఉందని అనుమానించాల్సి వస్తోంది. ఆన్ లైన్‌లో కాకుండా ఆఫ్ లైన్‌లో వే బిల్లులు జారీ చేస్తున్నారు. హైవేల పక్కనే డంప్‌లు పెట్టి దోచుకుంటున్నారు. అనుయాయులు, కజిన్ బ్రదర్ అనిల్ రెడ్డికి ఇసుకను జగన్ దోచిపెడుతున్నాడు. పారదర్శకత లేకుండా టెండర్‌లు పిలవడం అన్యాయం. ఎంఎస్‌టీసీ బ్రాంచ్ ఆఫీస్ విశాఖపట్నంలో ఉండగా.. కలకత్తా నుంచి ఇసుక టెండర్లు పిలవడంలోనే పెద్ద కుంభకోణం ఉంది. వీటన్నింటికి వెంకట్ రెడ్డి సమాధానం చెప్పాలని ఆనందబాబు డిమాండ్ చేశారు.

చంద్రబాబు స్కిల్ డెవలప్ మెంట్ కేసుపై సీఐడీ చీఫ్ సంజయ్, ఏఏజీ సుధాకర్ రెడ్డి హైదరాబాద్, విజయవాడ, ఢిల్లీ లలో ప్రెస్ మీట్ లు పెట్టి అభాసుపాలయ్యారు. చంద్రబాబుపై మద్యం కేసులు పెట్టటంపై బ్యావరేజెస్ కార్పొరేషన్ ఎండీ వాసుదేవరెడ్డి సమాధానం చెప్పాలి. అసలు నిందితులను వదిలేసి.. ప్రతి దానికి చంద్రబాబుపై కేసులు పెడుతున్నారు. మాజీ మంత్రి పీతల సుజాతపై కూడా కేసు పెట్టారు. ప్రజలెవరూ జగన్ ను ముఖ్యమంత్రిగా కొనసాగించడానికి సిద్ధంగా లేరు. తరిమి కొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని నక్కా ఆనందబాబు స్పష్టం చేశారు.

# హైదరాబాద్‌లో భారీ అగ్ని ప్రమాదం

*(మొదటి పేజీ తరువాయి)*

గ్యారేజ్‌లో ఉన్న మిగతా కెమికల్ డబ్బాలను అగ్నిమాపక సిబ్బంది బయటకు తీసుకొచ్చారు. ప్రమాదంతో గ్యారేజ్‌లో ఉన్న పలు వాహనాలు అగ్నికి ఆహుతయ్యాయి.

ఘటనాస్థలంలో జీహెచ్ఎంసీ, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది సహాయ చర్యలు చేపట్టారు. నిచ్చెనల సహాయంతో భవనంలోని మహిళలు, చిన్నారులను సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. ఈ అగ్నిప్రమాదంలో 21 మంది అస్వస్థతకు గురైనట్లు పోలీసులు తెలిపారు. వారిలో 8 మంది అపస్మారకస్థితిలో ఉన్నారని... వారందరినీ ఉస్మానియా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు చెప్పారు. ఒకటో, రెండవ అంతస్తులో ఉన్న వాళ్లే మృత్యువాత పడ్డారని పోలీసు అధికారులు తెలిపారు. మూడు, నాలుగు అంతస్తులో ఉన్నవాళ్లు సేఫ్ గా ఉన్నారన్నారు. ఒకే కుటుంబంలో ఆరుగురు మృతి చెందారన్నారు.

ఈ ప్రమాదంపై పూర్తి స్థాయిలో దర్యాప్తునకు తెలంగాణ ప్రభుత్వం ఆదేశించింది. మృతుల కుటుంబాలకు రూ.5లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. అగ్నిప్రమాద స్థలాన్ని మంత్రులు కేటీఆర్, తలసాని సందర్శించి అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

అగ్ని ప్రమాదం ఘటనకు సంబంధించిన వివరాలను ఫైర్‌మాన్ ఆదర్శ్ మీడియాకు వివరించారు. నాంపల్లిలో అగ్నిప్రమాదం జరిగిందని తమకు సమాచారం వచ్చిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని రెండు, మూడు అంతస్థుల్లో ఉన్నవారిని కాపాడినట్లు తెలిపారు. తమ చేతులతో 21 మందిని కాపాడామన్నారు. ఒక చిన్న పాపను చేతులతో ఎత్తుకొని వెళ్లి హాస్పిటల్‌కు తరలించినట్లు ఫైర్ మాన్ వెల్లడించారు.

రెండో అంతస్తులో ఉన్న ఆరుగురు పొగపీల్చి అపస్మారకస్థితిలోకి వెళ్లారని.. లోపలికి వెళ్లి చూసేసరికి ప్రాణాలు కోల్పోయారన్నారు. మూడు, నాలుగు అంతస్తుల్లో ఉన్న వారు అస్వస్థతకు లోనుకాగా వెంటనే ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. తాము లోపలికి వెళ్లే సమయంలో దట్టమైన పొగలు, మంటలు భారీగా ఉన్నాయన్నారు. ఆ పొగకు మంటలకు భయపడి మహిళలు డోర్లు మూసివేయడంతో పొగ మొత్తం చుట్టుకుందన్నారు. ఆ పొగ పీల్చి కొందరు ప్రాణాలు కోల్పోయారన్నారు. వారిని కాపాడాలని ఎంతో ప్రయత్నం చేశామని.. కానీ దురదృష్టశాత్తు ఫలితం లేకపోయిందన్నారు. రెస్క్యూ ఆపరేషన్ పూర్తి అయిందన్నారు. మరోసారి మంటలు వ్యాపించకుండా లోపల ఉన్న రసాయన పదార్థాలను బయటకు తరలించామని ఆదర్శ్ వెల్లడించారు.

భవన యజమాని రమేష్ జైస్వాల్‌కు ప్లాస్టిక్ తయారుచేసే పరిశ్రమ ఉన్నట్లుగా గుర్తించారు. 5 అంతస్తుల భవనంలో గ్రౌండ్ ఫ్లోర్‌లో 150కి పైగా కెమికల్ డ్రమ్ములు నిల్వచేశారు. మృతులను అజం (58), రెహానా (50), సమీన్ (26), తహూరా (35), తూబ (6), తరూబా (13), జకీర్ హుస్సేన్ (66), నికత్ సుల్తానా (55), హసీబ్ (32)గా గుర్తించారు.









# గుడ్డి ప్రభుత్వం - గుంతల రోడ్లు

రోడ్లు నాగరికతకు చిహ్నాలు. రహదారుల రూపురేఖలను బట్టి ఆయా ప్రాంతాల అభివృద్ధిని అంచనా వేయవచ్చు. మౌలిక వసతుల్లో నీరు, విద్యుత్ కంటే రహదారులకే ఎక్కువ ప్రాధాన్యత ఉంటుంది. పరిశ్రమలు రావాలన్నా, పారిశ్రామికంగా అభివృద్ధి చెందాన్నా రహదారులే అత్యంత కీలకం. కానీ మన రాష్ట్రంలో రోడ్లు అస్తవ్యస్తంగా మారి దాదాపు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ప్రస్తుతం కొన్ని రోడ్ల ఆనవాళ్లు కూడా కనిపించడం లేదు. సకాలంలో మరమ్మతులు చేయకపోవడంతో అడుగుకో గుంట చొప్పున రెండు నుంచి నాలుగు అడుగుల లోతుకు గోతులుగా మారాయి. వర్షాకాలంలో స్విమ్మింగ్ పూల్స్ ను తలపిస్తున్నాయి. కొన్ని చోట్ల గ్రామస్థులు వరినాట్లు కూడా వేస్తూ, మరికొన్ని చోట్ల ఈత కొడుతున్నారు. రోడ్లు చెరువుల్లా మారడంతో పశువులను కూడా అక్కడే శుభ్రపరుస్తూ తమ ఆవేదనతో కూడిన నిరసనలు తెలియజేస్తున్నారు.

రాష్ట్రంలో 14వేల కి.మీల రాష్ట్ర, 20వేల కి.మీ జిల్లా రహదారులు ఉన్నాయి. ఈ రహదారుల్లో ఎక్కువభాగం రోడ్లు భవనాల శాఖ, పంచాయతీ రాజ్ శాఖ నిర్వహిస్తోంది. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతి మూడు నెలలకు ఒకసారి రోడ్లపై సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు. వచ్చే నెల నుంచి రోడ్ల రూపురేఖలు పూర్తిగా మారిపోవాలి, ఎక్కడా గోతులు కనిపించకూడదు అని ఆదేశాలు జారీచేసేవారు. కొత్తలో నిజమేనని ప్రజలందరూ బాగా సంతోషించారు. నాలుగున్నరేళ్లు గడిచిపోయాయి, ఎప్పుడు రోడ్లు అద్దంలా మెరిసిపోతాయని ప్రజలందరూ ఎదురుచూస్తూనే ఉన్నారు. ఎక్కడా ఒక్క తట్ట మట్టి కూడా వేసిన దాఖలాలు కనిపించడం లేదు. కొత్త రోడ్లు నిర్మించకపోగా.. రాజధాని అమరావతిలో మంచి రోడ్లను సైతం తవ్వి కంకర, మట్టిని అమ్ముకోవడం ఈ ప్రభుత్వ నిర్వాకానికి పరాకాష్ట.

అన్ని రోడ్ల నిర్మాణాలకు, మరమ్మతులకు క్రమంతప్పకుండా టెండర్లు పిలుస్తూనే ఉన్నారు. మొదట్లో కాంట్రాక్టర్లు ఉత్సాహంగా టెండర్లలో పాల్గొనేవారు. తరువాత బిల్లులు రాకపోవడంతో టెండర్లు వేయడం మానివేశారు. ముడుపులు చెల్లిస్తేనే కొంతమందికి అరకొరగా బిల్లులు వచ్చాయి. తీవ్రమైన నిధుల కొరత, దీనికితోడు పాలకపక్ష నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారాయి. బిల్లులు రాకపోవడంతో కొంతమంది అప్పులపాలై దొంగలుగా మారారు. కాంట్రాక్టర్లను దొంగలుగా, పింఛనుదారులను పిక్ పాకెటర్లుగా మారేలా ప్రభుత్వమే చేస్తోందని హైకోర్టు తీవ్రమైన వ్యాఖ్యలు చేయడం మనం చూశాం. నాడు పోషకులు, నేడు యాచకులమని, తమకు ఆత్మహత్యలే శరణ్యమని ప్లకార్డులతో కాంట్రాక్టర్లు నిరసన తెలుపుతున్నారు. 2018-19లో చేసిన పనుల తాలుకా బిల్లులు చెల్లించడంలో జరుగుతున్న జాప్యంపై కాంట్రాక్టర్లు 2021లో హైకోర్టును ఆశ్రయించారు. సత్వరమే బిల్లులు చెల్లించాలని కోర్టు ఆదేశాలు జారీచేసినప్పటికీ రకరకాల రూపాల్లో ఇబ్బందులు పెడుతున్నారు. రోడ్ల తాలుకా కొలతలు వేసి, క్వాలిటీ కంట్రోల్ వారు పరిశీలించి, అనంతరం ఎమ్-బుక్కుల్లో రికార్డ్ కూడా చేశారు. రావాల్సిన బిల్లుకు ఫండ్ ట్రాన్స్ ఫర్ ఆర్డర్ (ఎఫ్టీవో) కూడా విడుదల చేశారు. తిరిగి ఇప్పుడు క్వాలిటీ కంట్రోల్ పేరుతో వేధింపులకు గురిచేస్తున్నారు.

ఇటీవల పల్నాడు జిల్లాలో బత్తిన ఆనంద్ అనే వ్యక్తి రోడ్లపై గుంతలు కారణంగా ప్రమాదానికి గురై మరణించాడు. అతని భార్య గర్భవతి కావడంతో కారంపూడి పీహెచ్ సీకి తీసుకెళ్లారు. అక్కడ సరైన వసతులు లేని కారణంగా గురజాలకు అటు నుంచి నర్సరావుపేట ఆసుపత్రికి పంపారు. భార్యను ఆసుపత్రిలో చేర్పించి డబ్బుల కోసం ఇంటికి ద్విచక్ర వాహనంపై బయలుదేరగా జూలకల్లు వద్ద రోడ్డుపై ఉన్న గుంతలో పడి మరణించాడు. ఒక వార్డులో పుట్టిన బిడ్డ, మరోవార్డులో మరణించిన తండ్రి మృతదేహం ఘటన రాష్ట్రవ్యాప్తంగా అందరినీ కలచివేసింది. కృష్ణా జిల్లా తేలప్రోలు- అనందపురం రహదారి మధ్యలో ఉన్న గొయ్యి ఉంగుటూరు ఎంపీపీ ప్రసన్నలక్ష్మి మృతికి కారణమైంది. 2022లో రోడ్డు ప్రమాదాల్లో అత్యధికంగా మరణించిన వారి జాబితాలో దేశంలో ఆంధ్రప్రదేశ్ 7వ స్థానంలో నిలిచిందని కేంద్ర గణాంకాలు చెబుతున్నాయి. మానవ తప్పిదాలు, రోడ్లు సరిగా లేకపోవడమే ఇందుకు కారణం.

కేబినెట్ లో ఉన్న ఏ మంత్రి ఇలాకాలో కూడా రోడ్లు సక్రమంగా లేవు. కానీ ఎవరూ నోరు విప్పి మాట్లాడటానికి సాహసం చేయడం లేదు. ముఖ్య మంత్రి జగన్ రెడ్డి రోడ్లపై ప్రయాణిస్తే ప్రయాణికుల వెతలు, బాధలు తెలుస్తాయి. బహుశా రోడ్లు బాగా లేవనే కారణంగానే 4,5 కి.మీలు సైతం హెలికాప్టర్ లలోనే ప్రయాణిస్తున్నారని ప్రజలు భావిస్తున్నారు. ముఖ్యమంత్రి స్వయంగా హామీ ఇచ్చి శంకుస్థాపనలు చేసిన రోడ్లు సైతం కనీసం మొదలుపెట్టలేదు. ఆంధ్రప్రదేశ్ లో 80కి.మీ రోడ్డు ప్రయాణం చేశాను, తెలంగాణ వెనుకపడింది అనుకున్నా.. కానీ ఇక్కడ పరిస్థితి మరీ అధ్వానంగా ఉందని అదిలాబాద్ ఎంపీ సోయం బాబూరావు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. మన రాష్ట్ర రోడ్లపై ప్రయాణించడం ఒక శిక్ష లాంటిదని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలు, విదేశీ వ్యవహారాల సహాయమంత్రి మురళీధరన్ ట్వీట్ చేయడం జరిగింది. డబుల్ రోడ్డు ఉంటే తెలంగాణ, సింగిల్ రోడ్డు ఉంటే ఆంధ్రా అని ఇటీవల కేసీఆర్ ఎగతాళి చేశారు. అంతకుముందు ఏపీ రోడ్లు ఎంత ఘోరంగా ఉన్నాయో అని కేటీఆర్, హరీష్ రావు కూడా అవహేళన చేశారు.

రాష్ట్రంలో రోడ్లన్నీ నరకకూపాలుగా మారిపోయాయి, రోడ్లపై ప్రయాణించాలంటే వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సిన దుస్థితి దాపరించిందని, ఆఖరికి గాయాలపాలైన వారి కారణంగా వైద్యులకు పనిపెరిగిందని వైసీపీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుత దుస్థితికి అద్దం పడుతున్నాయి. రోడ్లు వేయడానికి ప్రభుత్వం వద్ద డబ్బులు లేవు, ఉన్న డబ్బులు సంక్షేమ పథకాలకు ఖర్చుపెడుతుంటే రోడ్లు వేయడానికి డబ్బులు ఎక్కడి నుంచి వస్తాయని ఎమ్మెల్యే కన్నబాబు వ్యాఖ్యానించారు. రోడ్ల కారణంగా లారీలు, బస్సులు, కార్లు, ఆటోలు, ద్విచక్రవాహనాల లైఫ్ టైం తగ్గిపోతోంది. పెట్రోల్, డీజిల్ కూడా వృధా అవుతోంది. వాహనాల రిపేర్లకు అధికమొత్తం వెచ్చించాల్సి వస్తోంది. ప్రయాణ సమయం ఎక్కువవుతోంది. గర్భిణీ స్త్రీలు, వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లలు అవస్థలు వర్ణనాతీతం. రోడ్లపై ప్రయాణం చేయడం సాధ్యపడక.. ప్రజలే స్వయంగా పూనుకుని మరమ్మతులు చేసుకుంటున్నారు. కొన్నిచోట్ల తమ వాహనాలు గుల్లకాకుండా ఉండేందుకు ఆటో డ్రైవర్లే రోడ్లను మరమ్మతులు చేసుకుంటున్నారు.

అధికారంలోకి వస్తే పెట్రోల్, డీజిల్ పై వ్యాట్ పూర్తిగా రద్దుచేస్తానని ప్రతిపక్ష నేతగా జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే వ్యాట్ రెండుసార్లు పెంచారు. కరోనా కష్టాల్లో ప్రజలు ఉంటే డెవలప్ మెంట్ సెస్, రోడ్ సెస్ పేరుతో భారం మోపారు. దేశంలోనే పెట్రోల్, డీజిల్ ధరలు అధికంగా ఉన్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రికార్డ్ నెలకొల్పింది. ఏడాదికి వెయ్యి కోట్ల అదనపు భారం మోపుతున్నారు. గత ప్రభుత్వం రూ.5,694 కోట్లతో 23,553 కి.మీ రోడ్లు వేశారు. 12వేల కోట్లతో టీటీ రహదారుల పనులు చేపట్టారు. జాతీయ



మన్నవ సుబ్బారావు

రహదారులకు నిధులు తీసుకురావడంలో జగన్ రెడ్డి పూర్తిగా వైఫల్యం చెందారు. ఒక్క ఫ్లైఓవర్ బ్రిడ్జి కూడా తీసుకురాలేదు. కేంద్ర బడ్జెట్ 2022-23లో ఏపీ రూరల్ రోడ్డు ప్రాజెక్టు కింద ఏఐఐబీ నిధులు 15 వందల కోట్లు కేటాయిస్తే.. రూ.655 కోట్లే ఖర్చు చేశారు. దీంతో 2023-24 బడ్జెట్ లో కేవలం రూ.413 కోట్లే కేటాయించారు. రోడ్ల పునర్ నిర్మాణానికి 2022-23 బడ్జెట్ లో రూ.979 కోట్లు కేటాయిస్తే.. రూ.247 కోట్లే ఖర్చు చేశారు. అలానే మండల లింక్ రోడ్లు, ఇతర రోడ్లకు కేటాయించిన నిధులు కూడా సక్రమంగా ఖర్చుపెట్టలేదు.

గుడ్డి ప్రభుత్వానికి గుంతల రోడ్లు కనిపించడం లేదు. జగన్ రెడ్డి అరాచక పాలనతో కాంట్రాక్టర్లు బెంబేలెత్తిపోతున్నారు. నేరుగా బ్యాంకుల ద్వారా బిల్లులు చెల్లిస్తున్నామని చెబుతున్నప్పటికీ నమ్మకం కుదరడం లేదు. నూతన రోడ్లు నిర్మించకపోయినా కనీసం ఉన్న రోడ్లకైనా తక్షణమే మరమ్మతులు చేపట్టాలి. కాంట్రాక్టర్లకు బకాయిలు చెల్లించి, వారిపై వేధింపులు ఆపి భరోసా నింపాలి. రోడ్లను నిర్మించడం ద్వారా పారిశ్రామికంగా అభివృద్ధి చెంది సంపద పెరుగుతుంది. ఈ దిశగా ప్రభుత్వం చర్యలు చేపడితే ఉద్యోగ, ఉపాధి రంగాలు కూడా ఊపందుకుంటాయి. ఇప్పటికైనా జగన్ రెడ్డి వాస్తవాలు గ్రహించాలి ప్రతిపక్ష నేతలపై కక్షసాధింపు చర్యలకు వెచ్చించే సమయాన్ని ప్రజల బాగు, రాష్ట్ర అభివృద్ధిపై దృష్టిపెట్టాలి.

## అక్రమ కేసులపై కార్యకర్తలు భయపడవద్దు

- ఎన్ని కేసులు పెట్టినా న్యాయపరంగా పార్టీ అండగా ఉంటుంది
- ఒక మహిళ నైన నాపై కూడా అక్రమంగా కేసులు పెట్టారు
- అధికారం వచ్చాక అక్రమ కేసులకు రిటర్న్ గిఫ్ట్ ఉంటుంది
- టిడిపి నాయకులు కార్యకర్తలకు మాజీ మంత్రి పరిటాల సునీత భరోసా

రాప్తాడు (చైతన్యరథం): వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత వందల మంది టీడీపీ కార్యకర్తలు నాయకులపై అక్రమ కేసులు పెట్టారని., అయితే వీటిపై ఎవరు భయపడవద్దని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. ఎన్ని కేసులు పెట్టినా దానికి న్యాయపరంగా పార్టీ అండగా ఉంటుందని ఆమె భరోసా ఇచ్చారు. రామగిరి మండలం, వెంకటాపురంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ 2019 నుంచి పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసుల పర్వం ప్రారంభమైందన్నారు. ఇప్పటికే రాప్తాడు నియోజకవర్గంలో వందలాదిమందిపై కేసులు పెట్టారని... కొంతమందిని జైలుకు కూడా పంపించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక మహిళనైన నాపై కూడా ఎన్నో కేసులు పెట్టారని సునీత ఫైర్ అయ్యారు. టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టు తరువాత రాప్తాడు నియోజకవర్గంలో కొందరు మహిళలు నిరసనలు తెలియజేస్తే వాటిపై కూడా కేసులు పెట్టారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి పరిస్థితి ఉందని.. కానీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందన్నారు .పార్టీ తరఫున ఇప్పటికే చాలా మందికి న్యాయ సహాయం అందించటం జరిగిందన్నారు. అయితే, ఇంకా చాలా మంది కార్యకర్తలు అక్రమ కేసులతో ఇబ్బందులకు గురవుతున్నారని... అటువంటి వారందరికీ పార్టీ మెరుగైన న్యాయ సహాయం అందించేందుకు అధిష్టానం తగు చర్యలు తీసుకుంటుందన్నారు.

దీనిపై రాష్ట్ర స్థాయిలో, పార్లమెంట్ స్థాయిలో న్యాయ నిపుణులతో కమిటీ వేసి, ప్రతి కేసును సమీక్ష జరిపి తగు చర్యలు తీసుకోవాలని పార్టీ నిర్ణయించిందని సునీత అన్నారు. అందుకే నియోజకవర్గములో 2019 జూన్ నుంచి ఇప్పటి వరకు మన కార్యకర్తలపై గాని,



నాయకులపై గాని పెట్టిన అక్రమ క్రిమినల్ మరియు సోషల్ మీడియా కేసులు పూర్తి వివరాలు ఒక దరఖాస్తు రూపంలో పార్టీ అధిష్ఠానానికి పంపుతున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో ఇలా అక్రమ కేసులు ఎదుర్కొంటున్న వారు వాటి వివరాలను పంపాలని ఆమె సూచించారు. నవంబర్ 25వ తేదీలోగా ఈ వివరాలు అందజేయాలని సూచించారు అలాగే మనపై దాడులు జరిగినప్పుడు మనం చేసిన ఫిర్యాదులు వివరాలు కూడా విడిగా అందజేయాలని సూచించారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణములో కార్యకర్తలపై కేసులు పెట్టి వారిని ఇబ్బందికి గురి చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందని సునీత అన్నారు అందుకే పార్టీ అధిష్టానం దీనిపై చట్టపరంగా సమీక్ష చేసి అవసరమైన న్యాయ పోరాటం చేయాలని నిర్ణయించిందని చెప్పారు. ప్రతి ఒక్కరూ కేసుల వివరాలను అందజేయాలని కార్యకర్తలు, నాయకులకు విజ్ఞప్తి చేశారు. ఇలాంటి అక్రమ కేసులకు టిడిపి కార్యకర్తలు కానీ నాయకులు కానీ బెదిరే పరిస్థితి లేదన్నారు. మనపై పెట్టిన కేసులపై న్యాయ సాయం అందించడమే కాకుండా అధికారంలోకి వచ్చాక వీటికి రిటర్న్ గిఫ్ట్ కూడా కచ్చితంగా ఇస్తామని ఆమె స్పష్టం చేశారు...

### భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్న గన్నీ

కురెళ్ళగూడెం (చైతన్యరథం): భీమడోలు మండలం కురెళ్ళగూడెం గ్రామంలో జరుగుతున్న భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం లో ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ ప్రతి కుటుంబానికి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒనగూరే ప్రయోజనాలను ఇంటింటికి తిరిగి గన్ని వీరాంజనేయులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు శిరిబత్తిన వీరవెంకట సత్యన్నారాయణ, మాజీ సొసైటీ అధ్యక్షులు గన్ని నాగ గోపాలరావు తెలుగుదేశంపార్టీలో వివిధ హోదాలలో ఉన్న తెలుగుదేశం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# డ్రైనేజీ వ్యవస్థను నిర్వీర్యం చేసిన జగన్ ప్రభుత్వం!

## - శాసనసభ్యులు గద్దె రామ్మోహన్

**విజయవాడ తూర్పు (చైతన్యరథం):** నగరంలో ఏ మూలకు వెళ్ళినా డ్రైనేజీలు పొంగి పొర్లుతున్నాయని, వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగున్నర సంవత్సరాలు దాటినప్పటికీ ఎక్కడా కూడా డ్రైనేజీ పనులు చేయలదేని, జగన్ ప్రభుత్వంలో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అయిందని శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం 2వ డివిజన్ పడవలరేవు పిచ్చెమ్మగుడి వీధి, గోపిశెట్టి వారి వీధిలలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించి, బాబుష్యూరిటీ బాండ్ పత్రాలను పంపిణీ చేశారు. ఈ పర్యటనలో పడవల రేవు తంబాబత్తుల వారి వీధిలో డ్రైనేజీ సమస్య అధికంగా ఉందని స్థానికులు గద్దె రామమోహన్ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం కె. సామ్రాజ్యంకు స్వయం ఉపాధి నిమిత్తం రూ.15 వేలు విలువ చేసే తోపుడు బండిని గద్దె రామమోహన్ సొంత నిధులతో అందజేశారు. ఈ సందర్భంగా గద్దె రామమోహన్ మాట్లాడుతూ విజయవాడ నగరంలో డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఎం.పి కేశినేని నాని కేంద్రప్రభుత్వం నుంచి స్ట్రామ్ వాటర్ స్కీం క్రింద రూ.450 కోట్లు నిధులు తెచ్చి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు మొదలు పెట్టడం జరిగిందన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను చెన్నైకు చెందిన ఎల్ అండ్ టి వారు చేపట్టి రూ.230 కోట్లతో సగంపనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. తదుపరి 2019 ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జగన్ ప్రభుత్వం చంద్రబాబు నాయుడు మొదలు పెట్టిన ప్రతిపనిలో కాంట్రాక్ట్ కంపెనీలను మార్చి వేశారని, దానిలో భాగంగానే ఎంతో పేరు ప్రఖ్యాతలు ఉన్న ఎల్ అండ్ టి కంపెనీ వారిని కూడా పంపివేశారన్నారు. చంద్రబాబు తెచ్చిన కాంట్రాక్ట్ సంస్థ కాబట్టి వారికి నచ్చకపోతే మార్చుకోవడంలో తప్పులేదని, కాంట్రాక్ట్ సంస్థ మార్పు పేరుతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులనే శాశ్వతంగా నిలిపివేశారన్నారు. కేంద్రం రూ.450 కోట్లు ఇస్తే అందులో తెదేపా ప్రభుత్వంలో రూ.230 కోట్లు పనులు జరిగాయని, మిగిలిన రూ.220 కోట్ల పనులను వైకాపా ప్రభుత్వం నిలిపివేసిందని, ఆ డబ్బులు ఏమి చేశారో, ఎటు మరల్చారో, ఏమైపోయాయో ఎవరికీ తెలియదన్నారు. గత తెదేపా ప్రభుత్వం సగం మేర చేసిన పనులను జగన్ ప్రభుత్వం కొనసాగించి ఉంటే నగరంలో వర్షపు నీటితో ఇబ్బందులు పడే పరిస్థితి ప్రజలకు వచ్చేది కాదన్నారు. గతంలో మాచవరం ఎస్. ఆర్. ఆర్ కాలేజీ వద్ద చిన్నపాటి వర్షానికే రోడ్డ మునిగిపోయేదని, గత ప్రభుత్వంలో చేసిన డ్రైనేజీ పనులతో అక్కడి సమస్య పూర్తయిందన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే స్ట్రామ్వటర్ పనులు తిరిగి ప్రారంభించి పడవలరేవు సెంటర్ తంబాబత్తుల వారి వీధిలో డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తామని గద్దె రామమోహన్ స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు.

డివిజన్ అధ్యక్షులు దాసరి గాబ్రియేలు మాట్లాడుతూ తంబాబత్తుల వారి వీధిలో డ్రైనేజీ సమస్యలతో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అధికార పార్టీ వారు సమస్యను పరిష్కరించడం లేదన్నారు. గత ప్రభుత్వంలో గద్దె రామమోహన్ చొరవతో 2వ డివిజన్ పరిధిలో స్ట్రామ్ వాటర్ స్కీమ్తో కొన్ని ప్రాంతాల్లో డ్రైనేజీ





సమస్యల పరిష్కరించడం జరిగిందని, తదుపరి ఎన్నికలు రావడం ప్రభుత్వం మారడంతో ఆ పనులు నిలిపివేశారన్నారు.

**బూత్ కన్వీనర్లతో సమావేశం**

2వ డివిజన్ పరిధిలోని తెదేపా బూత్ కన్వీనర్లతో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ సమావేశమై వారికి పలు సూచనలు చేశారు. ఓటర్ లిస్ట్ డ్రాఫ్ట్ లిస్టో ఓటర్ వెరిఫికేషన్ సక్రమంగా చేయాలని, తెదేపా వారి ఓట్లు తొలగించి ఉంటే వాటిని తిరిగి నమోదు చేయించడం, అలాగే దొంగ ఓట్లను గుర్తించి తనకు తెలియజేయాలన్నారు. దాంతో పాటు భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించి తెదేపా అధికారంలోకి వచ్చాక అందించే సంక్షేమ పథకాలపై వారికి వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సుగసాని కృష్ణప్రసాద్, కొండెపాటి శ్రీకృష్ణ, వెల్లంకి సుధాకర్, నాళం నరేంద్ర, దేవరపల్లి శ్రీహరి, డి.వి కృష్ణ, అనుమోలు పూర్ణ, మాందిన దుర్గాప్రసాద్, ఎస్. రత్నశ్రీ, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరులో ఒక్కరికీ కూడా రుణాలు ఇవ్వలేని వైసీపీ ప్రభుత్వం

- చంద్రబాబు నెల్లూరులో ఐటిడిఏ ప్రాజెక్టు నెలకొల్పి,90 శాతం సబ్సిడీ తో రుణాలు ఇచ్చింది
- పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి

**నెల్లూరు (చైతన్యరథం):** నెల్లూరులోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ గతంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు,నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రులుగా ఉన్న సమయంలో గిరిజనులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి,వారు సామాజికంగానూ,విద్యా పరంగానూ, ఆర్థికంగాను అభివృద్ధి చెందేందుకు అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేశారు. ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా నాడు తెలుగుదేశం ప్రభుత్వం ఎస్టీ కాలనీలలో పెద్ద ఎత్తున సిమెంట్ రోడ్లు వేయడంతో పాటు అనేక మౌలిక వసతులు కల్పిస్తే ,నేడు వైసిపి ప్రభుత్వం ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు అన్నింటినీ దారి మళ్లించి ఎస్టీ కాలనీలలో ఒక్క రోడ్ వేసిన పాపాన పోలేదు. అయితే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎస్టీ లకి సంబంధించి గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో అమలు చేస్తున్న దాదాపు 16 పథకాలను రద్దు చేసి,వారికి తీరని అన్యాయం చేసింది. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న సమయంలో అందరికీ ఇళ్ళ నిర్మాణం కొరకు రెండు లక్షలు ఇస్తే ఎస్సీ ఎస్టీలకు మాత్రం అదనంగా 50 వెలు కలిపి రూ. 2.5 లక్షలు ఇచ్చింది. నేడు వైసిపి ప్రభుత్వం అందరకీ ఇచ్చినట్లే రూ. 1.80 లక్షలు మాత్రమే ఇస్తుంది.ఎస్సీ,ఎస్టీ లకు అదనంగా ఒక్క రూపాయి కూడా ఇవ్వడం లేదు.పెరిగిన ధరలకు అనుగుణంగా ఇచ్చే అమౌంట్ పెంచవలసినది పోయి తగ్గించి ఇస్తుంది.ఇప్పుడు ఉన్న ధరలతో రూ. 1.80 లక్షల తో ఇంటి నిర్మాణం సాధ్యమా!

ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నెల్లూరు లో యానాదుల కోసం ప్రత్యేకంగా ఐటిడిఎ ప్రాజెక్టు నెలకొల్పి యానాదుల సంక్షేమ కోసం అనేక పథకాలు చేపట్టారు.నేడు వైసిపి ప్రభుత్వం ఐటిడిఎ నిధులు కూడా దారి మళ్లించి ఆ ప్రాజక్టు కూడా నిర్వీర్యం చేశారు.

గత తెలుగుదేశం ప్రభుత్వం గిరిజన యువత కొరకు 90 శాతం సబ్సిడీ తో రుణాలు ఇచ్చి లక్షలాది మంది గిరిజనులు ఆదుకోగా నేడు వైసిపి ప్రభుత్వం సబ్సిడీ రుణాలు పథకాన్ని కూడా ఎత్తివేశారు.ఈ నాలుగున్నర సంవత్సరాల వైసిపి పాలనలో ఒక్క గిరిజనుడు కైనా ఒక్క రుణం ఇచ్చారా! అని చేజర్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.



గత తెలుగుదేశం ప్రభుత్వం గిరిజనులకు 50 సంవత్సరాలకే పెన్షన్ ఇవ్వడం తో పాటు వారి పిల్లల చదువు కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం తో పాటు వాటి పిల్లల పెళ్లిళ్ల కోసం గిరి పత్రికా కళ్యాణ పథకం లాంటి అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసింది. గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఎస్టీలకు ఎటువంటి మేలు జరిగింది.ఈ వైసిపి ప్రభుత్వం హయాంలో వారికి ఏవిధంగా నష్టం జరుగుతుందొ వారందరికీ వివరించి వారిని చైత్యనం చేయవలసిన బాధ్యత ఎస్టీ నాయకులు పై ఉందని అన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిలు జెన్నీ రమనయ్య,మొగిలి కళ్లయ్య,ఎస్టీ విభాగం రాష్ట్ర అదికార ప్రతినిది పీరిగల నవీన్,రాష్ట్ర కార్యదర్శి చెలంచెర్ల సునీల్ జిల్లా ఎస్టీ విభాగం నాయకులు కత్తి ఆదిషేశయ్య. ఎక్కోల్లు సుధాకర్,యాకసిరి వెంకట రమణమ్మ తాళ్లూరి శశి కుమార్,గజ్జల చన్నకేశవ, కుడుముల్ల గోపాల్, చెంబేటి కొట్టయ్య,పోతురాజు రవి, దాసరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను గాలికొదిలేసిన వైసీపీ ప్రభుత్వం

- నాలుగున్నరేళ్లగా అరాచకపాలన చేస్తున్న జగన్‌రెడ్డి
- సమస్యలను పరిష్కరించేందుకు చొరవ చూపడం లేదు
- అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి బడేటి చంటి



**ఏలూరు (చైతన్యరథం):** రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలేసి రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిందని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి బడేటి చంటి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఏలూరు 11వ డివిజన్ లో మాజీ డిప్యూటీ మేయర్ చోడే వెంకటరత్నం ఆధ్వర్యంలో నిర్వహించిన బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి వైసిపి ప్రభుత్వం గత నాలుగున్నరేళ్లుగా చేస్తున్న అరాచక పాలనను వివరించారు. అనంతరం బడేటి చంటి మాట్లాడుతూ గడపగడపకు ప్రభుత్వం అంటూ వైసిపి నాయకులు దందాలు పెట్టడం తప్ప ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు చొరవ చూపటం లేదని ఆరోపించారు. ఏలూరు నగరంలో అనేక డివిజన్ల పరిధిలో సమస్యలు తాండవిస్తున్నాయని, అయితే ఏలూరు ఎమ్మెల్యే ప్రజలకు సేవ చేయాలనే విషయాన్ని మరిచిపోయి తన వ్యక్తిగత స్వార్ధానికి ప్రాధాన్యత ఇస్తున్నారని విమర్శించారు. రోడ్లు, డ్రైన్లు, కరెంటు సమస్యలతో ప్రజలు బాధ పడుతున్నా ఏలూరు ప్రజా ప్రతినిధి చోద్యం చూస్తున్నారు అని ఆరోపించారు. ప్రజాసేవ కన్నా ప్రతిపక్షాలపై కక్ష సాధింపే ప్రజా ప్రతినిధులకు లక్ష్యంగా మారిందని ఎద్దేవా చేశారు. అభివృద్ధి, ప్రజల సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని ప్రజలు విశ్వసిస్తున్నారని బడేటి చంటి పేర్కొన్నారు. వైసీపీ పాలనకు ప్రజలు చరమగీతం పాడే రోజులు దగ్గరపడ్డాయని ఆయన హెచ్చరించారు.

# బాబు మేనిఫెస్టోతో పేదరికం లేని సమాజం

## - గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్



**గుంతకల్లు (చైతన్యరథం):** మండలం గుండాల తాండ గ్రామం నందు బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం లో భాగంగా గుంతకల్లు నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు ఆర్. జితేంద్ర గౌడ్ పర్యటించి మినీ మేనిఫెస్టోలో పొందుపరిచిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజావేదిక నిర్వహించి వివరించారు. ఈ సందర్భంగా జితేంద్ర గౌడ్ మాట్లాడుతూ., జగన్ రెడ్డి అధికారంలోని రావడానికి ఎన్నికల ముందు మహిళలకు అపద్ధపు హమిలిచ్చి అధికారం చేపట్టాక ఒక్క హామీ నెరవేర్చలేదని, 45 సంవత్సరాలు నిండిన ఎస్సీ, ఎస్టీ,బీసీ మహిళలకు ఇస్తానన్న పింఛన్ ఇచ్చాడా అని ప్రశ్నించాడు.టీడిపి అధికారంలోకి రాగానే చంద్రబాబు గారు మేనిఫెస్టోలో పొందుపరిచిన మహిళల సంక్షేమం కోసం మహాశక్తి, బీసీల రక్షణ చట్టం మరియు ప్రణాళిక బద్ధంగా పేదలందరినీ ఆర్థికాభివృద్ధి పెంచడం కోసం పూర్ టు రీచ్ కార్యక్రమం చేపడుతమని తెలియజేశారు.సంపద సృష్టించి పేదరికం లేని సమాజం రూపొందించడమే చంద్రబాబు లక్ష్యమని,వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి చంద్రబాబుని ముఖ్యమంత్రి చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో క్లస్టర్ ఇంచార్జ్ గుమ్మనూరు వెంకటేష్, యూనిట్ ఇంచార్జ్ రమేష్,రాయల్ రామయ్య,నేటు నాయక్,నాగు నాయక్, శంకర్ నాయక్, పట్టణం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ ప్రమాదకర స్థితిలో ఢిల్లీ వాయు కాలుష్యం

ఢిల్లీ: ఇప్పటికే తీవ్ర వాయు కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరవుతున్న ఢిల్లీలో దీపావళి టపాసుల కారణంగా తీవ్రత మరింత పెరిగింది. శనివారం నాటికి కాస్త మెరుగుపడిన వాయు కాలుష్యం ఆదివారం నగరవాసులు భారీగా టపాసులు పేల్చడంతో రాజధాని ప్రాంతంలో మరోసారి పొగ అలుముకుంది. పండుగ కావడంతో ఈ టపాసుల మోత దేశం మొత్తం కొనసాగింది. దీంతో కాలుష్యం బారిన నగరాల జాబితాలో దేశంలోని మరో రెండు ప్రాంతాలు చేరాయి. ఈ కారణంగా ప్రపంచంలోనే అత్యంత కాలుష్యవంతమైన టాప్ 10 నగరాల్లో ఢిల్లీ సరసన దేశంలోని మరో రెండు నగరాలు చేరాయి. దీపావళి టపాసుల కారణంగా కోల్‌కతా, ముంబై నగరాల్లో కూడా సోమవారం ఉదయం నాటికి తీవ్ర వాయుల కాలుష్యం అలుముకుంది. స్విస్ గ్రూప్ ఐక్యూ ఎయిర్ ప్రకారం సోమవారం ఉదయం ఢిల్లీలో ఎయిర్ క్వాలిటీ సూచిక 420కి చేరుకుంది. ఇది ప్రమాదకర కేటగిరీ కిందికి వస్తోంది.

కాగా ప్రపంచంలోనే అత్యంత కాలుష్యవంతమైన నగరాల జాబితాలో ఢిల్లీ అగ్ర స్థానంలో ఉంది. ఆదివారం అర్ధరాత్రి తర్వాత అయితే ఢిల్లీలో దట్టమైన పొగ వ్యాపించింది. ఆ సమయంలో ఏక్యూఐ అత్యంత ప్రమాదకర స్థాయిలో ఏకంగా 680కి చేరుకుంది. ఎయిర్ క్వాలిటీ సూచిక 196గా నమోదైన కోల్‌కతా ఈ జాబితాలో నాలుగో స్థానంలో ఉంది.



ఎయిర్ క్వాలిటీ సూచిక 163గా నమోదైన ముంబై ఈ జాబితాలో 8వ స్థానంలో నిలిచింది. ఏక్యూఐ సూచిక 400 నుంచి 500 మధ్య నమోదైతే వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయిలో ఉన్నట్టు. ఈ స్థాయిలో ఉండే వాయు కాలుష్యం ఆరోగ్యవంతమైన వ్యక్తులపై కూడా ప్రభావం చూపుతుంది. ఇప్పటికే ఏదైనా వ్యాధులతో బాధపడుతున్నవారికి ఇది ప్రమాదకరమని వైద్యులు చెబుతున్నారు. ఎయిర్ క్వాలిటీ సూచిక 150 నుంచి 200 మధ్య నమోదైతే అస్తమా, ఊపిరితిత్తులు, గుండె సమస్యలతో బాధపడుతున్న వారు అస్వస్థతకు గురయ్యే అవకాశాలుంటాయి. ఏక్యూఐ 0 నుంచి 50 మధ్య ఉంటే మాత్రమే పరిస్థితులు మెరుగ్గా ఉంటాయి.

పరిస్థితులను అదుపులో ఉంచడానికి ప్రతి ఏటా ఢిల్లీలో బాణసంచా కాల్చడంపై అధికారులు నిషేధం విస్తుంటారు. కానీ ఆ నిషేధం చాలా అరుదుగా మాత్రమే అమలు అవుతుంటుంది. కాగా వ్యవసాయ వ్యర్థాలను కాల్చడం, వాహనాలు, పరిశ్రమలు, నిర్మాణాల నుంచి వచ్చే ధూళి పొగల కారణంగా ప్రతి సంవత్సరం శీతాకాలంలో ఢిల్లీలో వాయు కాలుష్యం ఏర్పడుతుంది. అదే సమయంలో దీపావళి పండుగ కూడా రావడంతో పరిస్థితి మరింత దిగజారుతుంది. వారం రోజులుగా ఢిల్లీలో తీవ్ర వాయు కాలుష్యం ఉన్న సంగతి తెలిసిందే. దీంతో కాలుష్యాన్ని అదుపు చేయడానికి ఢిల్లీలో అధికారులు వాహనాల వినియోగాన్ని నియంత్రించాలని భావించారు. కానీ శుక్రవారం వర్షం కురవడంతో పరిస్థితులు మెరుగుపడ్డాయి. దీంతో తమ నిర్ణయాన్ని అధికారులు వాయిదా వేశారు. దీపావళి తర్వాత వాహనాల వినియోగంపై ఆంక్షలు విధించే అంశంపై ఢిల్లీ ప్రభుత్వం సమీక్షించనుంది

## తన స్వంత పార్టీ నేతలనే కాంగ్రెస్ మోసం చేస్తోంది: ప్రధాని మోడీ

రాయపూర్: చత్తీస్‌గఢ్‌లో అధికారాన్ని చేజిక్కించుకోవడం కోసం బీజేపీ తీవ్ర కసరత్తులు చేస్తోంది. అక్కడ అధికారంలో ఉన్న కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టేందుకు.. ఆ పార్టీపై బీజేపీ నేతలు ఎన్నో ఆరోపణలు, విమర్శలు చేస్తున్నారు. ఇక ప్రధాని నరేంద్ర మోదీ అయితే.. మొదటి నుంచే ప్రతీ విషయంలోనూ కాంగ్రెస్ పార్టీని తప్పు పడుతూనే ఉన్నారు. తాజాగా ఆయన మరోసారి కాంగ్రెస్‌పై ధ్వజమెత్తారు. ఛత్తీస్‌గఢ్‌లోని ముంగేళి రాష్ట్రంలో నిర్వహించిన ర్యాలీలో.. సీఎం భూపేష్ బఘేల్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఛత్తీస్‌గఢ్ నుంచి కాంగ్రెస్ నిష్క్రమించే సమయం ఆసన్నమైందని, ఇచ్చిన వాగ్దానాలను ఆ పార్టీ నెరవేర్చలేదంటూ ఆయన విరుచుకుపడ్డారు. భూపేష్ బఘేల్, డిప్యూటీ సీఎం టీఎస్ సింగ్ డియో మధ్య కుదిరిన అధికార భాగస్వామ్య ఒప్పందాన్ని ప్రధాని మోదీ తప్పుపడుతూ.. తమ స్వంత సీనియర్ లీడర్లను కాంగ్రెస్ పార్టీ మోసం చేయగలిగినప్పుడు, ప్రజలను ఇది ఉపేక్షిస్తుందా? అని ప్రశ్నించారు. అబద్ధపు వాగ్దానాలతో కాంగ్రెస్ ప్రజల్ని మోసం చేస్తోందని, ఇప్పటివరకూ వారికి ఇచ్చిన హామీల్ని ఆ పార్టీ నెరవేర్చలేదని ఆరోపణలు చేశారు. చత్తీస్‌గఢ్‌లో తమ సమయం ముగిసిందన్న విషయం కాంగ్రెస్ పార్టీకి కూడా అర్థమైందని వ్యాఖ్యానించారు. ఈసారి భూపేష్ తన స్వంత నియోజకవర్గంలోనే ఓడిపోతారని తనకు ఢిల్లీలోని జర్నలిస్ట్ స్నేహితులు, రాజకీయ విశ్లేషకులు చెప్పారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తనని ఎంతో ద్వేషిస్తుందని, మొత్తం ఓబీసీ వర్గాన్ని ఆ పార్టీ దూషిస్తోందని సంచలన వ్యాఖ్యలు చేశారు. "కాంగ్రెస్ పార్టీ మోదీని ద్వేషిస్తోంది. ఇప్పుడు వాళ్లు మోదీ కమ్యునిటీని కూడా ద్వేషించడం ప్రారంభించారు. గత కొన్ని నెలలుగా మోదీ పేరుతో మొత్తం ఓబీసీ వర్గాన్ని కాంగ్రెస్ దూషిస్తోంది. అలా చేయొద్దని కోర్టు



ఆదేశాలు జారీ చేసినా, వాళ్లు క్షమాపణలు చెప్పడానికి నిరాకరించారు. ఓబీసీ కమ్యూనిటీ పట్ల వారికి ఎంత ద్వేషం ఉందో చెప్పడానికి ఇదే ఉదాహరణ" అని మోదీ వ్యాఖ్యానించారు. బాబాసాహెబ్ అంబేద్కర్‌ను అవమానించింది కాంగ్రెస్సేనని.. బాబాసాహెబ్ రాజకీయాలను అంతం చేయడానికి కాంగ్రెస్ కుట్ర పన్నిందని ఆరోపణలు గుప్పించారు. ఓటు బ్యాంకు, బుజ్జగింపుల కోసం కాంగ్రెస్ ఏం చేయడానికైనా సిద్ధపడుతుందని ప్రధాని మోదీ తన ప్రసంగంలో చెప్పుకొచ్చారు. ఇదిలావుండగా.. ఛత్తీస్‌గఢ్‌లోని మొత్తం 90 అసెంబ్లీ స్థానాల్లున్నాయి. నవంబర్ 7వ తేదీన 20 స్థానాలకు పోలింగ్ జరిగింది. మిగిలిన 70 స్థానాలకు నవంబర్ 17వ తేదీన పోలింగ్ జరగనుంది. కొన్ని సర్వేలు.. ఛత్తీస్‌గఢ్‌లో తిరిగి కాంగ్రెస్ పార్టీనే అధికారంలోకి వస్తుందని తేల్చాయి. అయితే.. బీజేపీ మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ అక్కడ అధికారం చేజిక్కించుకోవాలని సాయశక్తులా ప్రయత్నిస్తోంది. ఛత్తీస్‌గఢ్ ఇచ్చింది తామేనని, సెంటిమెంట్‌తో ఓటర్లను ఆకర్షించడానికి కూడా బీజేపీ వెనుకాడటం లేదు. మరి.. ఫలితాలు ఎలా వస్తాయో చూడాలి.

## దప్పుకొట్టుకోవడం ఆపి...రైల్వేల్లో దారుణ స్థితిని గమనించండి : ప్రియాంకా చతుర్వేది



ముంబయి: సూరత్ రైల్వే స్టేషన్‌లో చోటు చేసుకున్న తొక్కిసలాట వ్యవహారంపై శివసేన (యూబీటీ) ఎంపీ ప్రియాంక చతుర్వేది రైల్వే మంత్రిత్వ శాఖపై విరుచుకుపడ్డారు. ఈ ఘటనలో ఒక వ్యక్తి మరణించడంతో పాటు మరో ఇద్దరు ఆసుపత్రిపాలవ్వడంతో.. డప్పు కొట్టుకోవడం ఆపేసి, వాస్తవికతను తనిఖీ చేసుకోవాలని ఆమె సూచించారు. ఎక్స్ వేదికగా ఆమె ఈ మేరకు రైల్వే శాఖపై ధ్వజమెత్తారు. ఇదే సమయంలో తన ట్వీట్‌కి సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోని కూడా ఎటాచ్ చేశారు. "తమని తాము ప్రశంసించుకుంటూ డప్పు కొట్టుకునే ట్వీట్ వేయడానికి ముందు.. రైల్వే మంత్రిత్వ శాఖ రియాలిటీని చెక్ చేసుకోవాలి. సూరత్ రైల్వే స్టేషన్‌లో జరిగిన తొక్కిసలాట ఘటన చాలా విచారకరమైంది. ఇది ఎంతో భయంకరంగా ఉంది" అంటూ ప్రియాంక ట్వీట్ చేశారు. ఏదో ఒక చిన్న మంచి పని చేసి దానిపై గొప్పలు చెప్పుకోవడం కాదని, బయటకు వచ్చి రియాలిటీలో చోటు చేసుకుంటున్న తొక్కిసలాట ఘటనలపై కూడా చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఓ వ్యక్తి మృతి చెందడం నిజంగా బాధాకరమైన విషయమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇదిలావుండగా.. ఛత్ పండుగ కోసం బిహార్‌కు ప్రత్యేక రైలు వేయడంతో.. ప్రయాణికులు పోటెత్తారు. ఈ సందర్భంగా సూరత్ రైల్వే స్టేషన్‌లో తొక్కిసలాట జరగ్గా.. 40 ఏళ్ల వ్యక్తి మృతి చెందాడు. పోస్టుమార్టం రిపోర్ట్ తర్వాతే ఆ వ్యక్తి మృతికి గల కారణాలు తెలుస్తాయని స్మిమర్ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ జయేష్ పటేల్ తెలిపారు. మరో ఇద్దరికి కూడా శ్వాస తీసుకో వడంలో ఇబ్బంది కలగడంతో, వెంటనే వారిని ఆసుపత్రికి తరలిం చారు. ఈ ఘటన అనంతరం గాయపడిన వారిని రాష్ట్ర రైల్వే మంత్రి దర్శన జర్దోష్ పరామర్శించారు. ఆ తర్వాత ఎక్స్ వేదికగా, పండుగ సమయంలో ప్రతి ఒక్కరూ సొంతూరికి వెళ్తారని, అందు కోసం చాలా మంది రైలు ప్రయాణాన్ని ఎంచుకుంటారన్నారు. అయి తే.. ఆదివారం ప్రయాణికులు సూరత్ రైల్వే స్టేషన్‌లో కిక్కిరిసి పోయారని, అదుపు చేయలేనంత స్థాయిలో జనాలు పోటెత్తారని, దీంతో కొందరు ప్రయాణికులు ఊపిరాడక ఇబ్బందులు ఎదుర్కొన్నారని జర్దోష్ తెలిపారు. ఈ విషయం తెలిసిన వెంటనే రైల్వే యం త్రాంగం అప్రమత్తమై.. అందరికీ వైద్యం అందించిందని స్పష్టం చేశారు. కాగా.. జర్దోష్ ప్రయాణికులను కలుసుకొని, వారి పరిస్థితిని అడిగి తెలుసుకుని, అధికారులకు తగిన సూచనలు చేశారు.

## శుక్రుడు, అంగారకుడ్ని భారత్ చేరుకునేది ఎప్పుడంటే..!

న్యూఢిల్లీ: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'చంద్రయాన్-3' మిషన్ పూర్తిగా విజయవంతం అయ్యింది. చంద్రునిపై అది సాఫ్ట్ ల్యాండింగ్ చేసి, అక్కడ పరిశోధనలు జరిపి, ఎంతో కీలకమైన సమాచారాల్ని భూమికి పంపింది. దీని తర్వాత సూర్యునిపై అధ్యయనం కోసం చేపట్టిన సోలార్ మిషన్ 'ఆదిత్య ఎల్-1' సక్సెస్‌ఫుల్‌గా నింగిలోకి దూసుకెళ్లింది. లాగ్రాంజ్ పాయింట్ దిశగా దూసుకుపోతున్న ఈ మిషన్.. మార్గమధ్యంలో నుంచి తన పనిని మొదలుపెట్టేసింది. అనంతరం గగన్‌యాన్ ప్రాజెక్ట్‌లో భాగంగా నిర్వహించిన 'టెస్ట్ ఫ్లైట్' కూడా సక్సెస్ అయ్యింది. ఇప్పుడు శుక్రుడు, అంగారకుడిపై ఇస్రో దృష్టి సారించింది. ఇందుకు సంబంధించిన పనులు కూడా మొదలైనట్టు ఇదివరకే ఇస్రో వెల్లడించింది కానీ.. ఆ ప్రయోగాలు ఎప్పుడు చేపట్టనున్నారన్న విషయంపై మాత్రం క్లారిటీ ఇవ్వలేదు. లేటెస్ట్‌గా ఆ కీలక అప్డేట్‌ని బెంగళూరులోని యుఆర్ రావు శాటిలైట్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ ఎం శంకరన్ ఇచ్చారు. ఐదేళ్లలో అంగారకుడు, శుక్రుడు గ్రహాలపై భారత్ ఉనికిని గుర్తించాలని ఇస్రో భావిస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ మిషన్ కాన్సెప్ట్‌లపై అంతర్గత చర్చలు జరుగుతున్నాయని తెలిపారు. అయితే.. ప్రతీ మిషన్‌లోనూ కొన్ని సవాళ్లు ఉంటాయని అన్నారు. అంగారకుడి వాతావరణంలోకి ప్రవేశించినప్పుడు వ్యోమనౌక వేడెక్కడం, ల్యాండ్ అయ్యేందుకు సరైన ప్రదేశాన్ని కనుగొనడం వంటి సవాళ్లు ఉంటాయన్నారు. అంతేకాదు.. అంగారకుడు, శుక్రుడు లేదా ఇతర మిషన్‌లకు అవసరమైన భారీ పేలోడ్‌లను మోసుకెళ్లగల ప్రయోగ వాహనాలను అభివృద్ధి చేయాలన్నా అంత సులువు కాదని శంకరన్ తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా తాము మేము అంగారక గ్రహంపై ల్యాండింగ్ కోసం మిషన్ కాన్ఫిగరేషన్‌లను అధ్యయనం చేస్తున్నామన్నారు. అయితే.. రెండు అంశాలు తమని వెనక్కు నెట్టేస్తున్నాయన్నారు.

**అందులో ఒకటి..** విజయవంతం కాని చంద్రయాన్-2 ల్యాండింగ్. ఈ మిషన్ ఫెయిల్ అవ్వడం.. ల్యాండింగ్‌కు అవసరమైన సెన్సార్లపై తమ విశ్వాసాన్ని మందగించేలా చేసిందన్నారు. సెన్సార్లు బాగా పని చేయలేదని కాదని, చివరి లక్ష్యాన్ని సాధించలేకపోయాం కాబట్టి ఇవి సరిపోతాయో లేదో తమకు



తెలియదన్నారు. ఇప్పుడు ఏం చేయాలో తెలుసు కాబట్టి, ముందుకు సాగొచ్చున్నారు.

**ఇక రెండో సమస్య..** అధిక ద్రవ్యరాశిని కక్ష్యలోకి ప్రవేశపెట్టగల మన సామర్థ్యం గురించి! ప్రస్తుతమున్న ఎల్‌ఎంవి3 (లాంచ్ వెహికల్ మార్క్-3, ఇస్రో అభివృద్ధి చేసిన ప్రయోగ వాహనం) కెపాసిటీకి, ల్యాండింగ్ రిక్వైర్‌మెంట్స్‌కి కొంత గ్యాప్ ఉందని.. దీనిపై తాము అధ్యయనం చేస్తున్నామని శంకరన్ చెప్పారు. దీనికితోడు మరో సవాల్ కూడా ఉందన్నారు. అంగారకుడి గ్రహంలోని వేడిని తట్టుకోవడం కోసం ఒక రక్షణ కవచం అవసరం ఉంటుందని, దీంతో ద్రవ్యరాశి పెరుగుతుందని అన్నారు. ఈ విషయంపై తాము పరిశీలనలు జరుపుతున్నామని పేర్కొన్నారు. ఎల్‌ఎంవి3 మెరుగు పరిచే పనులు సాగుతున్నాయని.. వచ్చే రెండేళ్లలో 20-30 శాతం ఎక్కువ పేలోడ్ సామర్థ్యాన్ని ఇస్రో అంచనా వేస్తోందని ఆయన వివరించారు. మార్స్ మిషన్‌కు తమకు ఇప్పుడు అవకాశం ఉందని, ఇందుకు ఒక ప్రణాళిక రూపొందించగలగాలని శంకరన్ పేర్కొన్నారు. టెట్‌లైట్ ఉంది కాబట్టి.. ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. చంద్రయాన్-3 సక్సెస్.. తమలో ఆత్మ విశ్వాసాన్ని నింపిందని, శుక్రయాన్ ప్రాజెక్ట్ కూడా అలాగే విజయవంతం అవు తుందని తాము భావిస్తున్నామని.. త్వరలోనే ఈ ప్రాజెక్ట్ పనుల్ని ముందుకు తీసుకెళ్తా మని శుభవార్త కూడా చెప్పారు. భూమి, సూర్యుని సాపేక్ష స్థితిని బట్టి.. అంగారకుడు, శుక్రుడు ప్రయోగాలను ఏ రోజైనా ప్రారంభించవచ్చన్నారు. నాలుగైదు సంవత్సరాలలోపే ఇది సాధ్యం కావొచ్చని ఆయన చెప్పుకొచ్చారు.

## గాజా ప్రధాన ఆసుపత్రిలో

# నిలిచిపోయిన సర్వీసులు.. పోతున్న ప్రాణాలు




**గాజా:** దిగ్బంధించబడిన పాలస్తీనా భూభాగంలో ఇజ్రాయెల్-హమాస్ మధ్య జరిగిన యుద్ధం కారణంగా వందలాది మంది రోగులు చిక్కుకున్నందున గాజా యొక్క అతిపెద్ద ఆసుపత్రి పనిచేయడం ఆగిపోయిందని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. ఉత్తర గాజా స్ట్రిప్‌లోని అన్ని ఆసుపత్రులు ఇప్పుడు "సేవలో లేవు" అని హమాస్ ఆధ్వర్యంలోని ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఈ రోజు తెలిపింది. "డబ్ల్యుహెచ్‌వో గాజాలోని అల్-షిఫా ఆసుపత్రిలో ఆరోగ్య నిపుణులను సంప్రదించగలిగింది... ఆసుపత్రి ఇకపై ఆసుపత్రిగా పనిచేయదు" అని డబ్ల్యుహెచ్‌వో హెడ్ టెడ్రోస్ అధనామ్ ఘెబ్రేయేసస్ చెప్పారు. స్వర్గధామంలా ఉండాల్సిన ఆసుపత్రులు మరణం, విధ్వంసం మరియు నిరాశకు నిలయాలుగా మారినప్పుడు ప్రపంచం నిశ్శబ్దంగా ఉండదని ఆయన అన్నారు. ఉత్తర గాజాలో పరిస్థితి భయంకరంగా ఉంది, ఇక్కడ ఆసుపత్రులను ఇజ్రాయెల్ దళాలు దిగ్బంధించాయి. లోపల ఉన్నవారికి సంరక్షణ అందించలేకపోతున్నాయి. ఇంధన కొరతతో అల్-షిఫా ఆసుపత్రిలో కనీసం ఆరుగురు శిశువులు మరియు మరో తొమ్మిది మంది రోగులు మరణించారని హమాస్ ఆధ్వర్యంలోని ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. కనీసం ఇద్దరు నవజాత శిశువులు ఆసుపత్రిలో మరణించారు, అయితే ఎక్కువ మంది విద్యుత్తు అంతరాయం కారణంగా ప్రమాదంలో ఉన్నారని వైద్య సిబ్బందిని ఉటంకిస్తూ రాయిటర్స్ నివేదించింది. చుట్టుపక్కల ప్రాంతాలలో యుద్ధం కొనసాగుతున్నందున వేలాది మంది గజన్లు అల్-షిఫా ఆసుపత్రి చుట్టూ ఆశ్రయం పొందారు. గాజా నగరంలోని అల్-ఖుద్స్ ఆసుపత్రిలో కూడా జనరేటర్‌కు ఇంధనం లేకపోవడంతో సేవలందించలేదని పాలస్తీనా రెడ్ క్రెసెంట్ తెలిపింది. గాజాలోని ఆసుపత్రులను హమాస్ తమ ఆపరేషన్ల కోసం ఉపయోగిస్తున్నారని ఇజ్రాయెల్ పలు సందర్భాల్లో ఆరోపించింది. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం, ఈ ప్రాంతం ఎన్నడూ చూడని ఘోరమైనది, అక్టోబరు 7న హమాస్ కార్యకర్తలు గాజా నుండి దాడి చేసి, సరిహద్దు పట్టణాల నుండి ఇజ్రాయెల్‌లు మరియు విదేశీయులను చంపి, కిడ్నాప్ చేస్తున్నారు. ఇజ్రాయెల్‌పై బహుళ దాడుల్లో కనీసం 1,200 మంది మరణించారు. అంతేకాకుండా, గాజాలో జరిగిన యుద్ధంలో 44 మంది సైనికులు మరణించారని ఇజ్రాయెల్ సైన్యం సోమవారం తెలిపింది. దాడికి ప్రతిస్పందనగా, బెంజమిన్ నెతన్యాహు ప్రభుత్వం గాజాపై వైమానిక దాడులను ప్రారంభించింది. స్ట్రిప్ లోపల భూ కార్యకలాపాలను విస్తరించింది, హమాస్ మరియు వారి సైనిక సామర్థ్యాలను నాశనం చేస్తామని ప్రతిజ్ఞ చేసింది. హమాస్ ప్రభుత్వ మీడియా కార్యాలయం ప్రకారం ఎదురుదాడిలో 4,609 మంది పిల్లలతో సహా కనీసం 11,180 మంది మరణించారు. దాదాపు 3,000 మంది రోగులు మరియు సిబ్బంది ఆసుపత్రి కాంప్లెక్స్‌లో తగినంత నీరు మరియు ఆహారం లేకుండా చిక్కుకున్నారని యుఎన్ ఏజెన్సీలు తెలిపాయి. ఇద్దరు పొదిగిన శిశువులతో పాటు, కరెంటు కోత కారణంగా వెంటిలేటర్ ఆగిపోవడంతో ఒక వ్యక్తి కూడా మరణించాడు. మూడు రోజులుగా విద్యుత్ లేకుండా, నీరు లేకుండా మరియు చాలా పేలవమైన ఇంటర్నెట్‌తో అవసరమైన సంరక్షణను అందించే మా సామర్థ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేసింది" అని డబ్ల్యుహెచ్‌వో హెడ్ అన్నారు. అల్-షిఫా డైరెక్టర్ మహ్మద్ అబు సల్మియా కూడా... తమ సైనికులు 300 లీటర్ల ఇంధనాన్ని ఆసుపత్రికి అందించారని ఇజ్రాయెల్ చేసిన వాదనలను తిరస్కరించారు. అయినప్పటికీ 300 లీటర్లు కేవలం పావు గంట సమయం మాత్రమే జనరేటర్లకు శక్తిని ఇవ్వగలవు అని చెప్పారు.

# నేపాల్‌లో టిక్ టాక్ యాప్‌పై నిషేధం

ఖాట్మండు: సామాజిక సామరస్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని పేర్కొంటూ చైనా యాజమాన్యంలోని వీడియో షేరింగ్ యాప్ టిక్‌టాక్‌పై నేపాల్ ప్రభుత్వం సోమవారం నిషేధం విధించినట్లు స్థానిక మీడియా తెలిపింది. ఇటీవల జరిగిన క్యాబినెట్ సమావేశంలో టిక్‌టాక్‌ను నిషేధిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు దేశ కమ్యూనికేషన్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి రేఖా శర్మ తెలిపారని ఖాట్మండు పోస్ట్ తెలిపింది. అయితే ఈ నిర్ణయం ఎప్పుడు అమల్లోకి వస్తుందనేది ఇంకా తెలియాల్సి ఉందని ప్రభుత్వ అధికార ప్రతినిధి రేఖా శర్మ తెలిపారు. ఖాట్మండు పోస్ట్ ప్రకారం, భావప్రకటనా స్వేచ్ఛ ప్రాథమిక హక్కు అయినప్పటికీ, సమాజంలోని పెద్ద వర్గంపై టిక్‌టాక్ ద్వేషపూరిత ప్రసంగాల ధోరణిని ప్రోత్సహిస్తోందని విమర్శించింది. గత నాలుగేళ్లలో వీడియో షేరింగ్ యాప్‌లో 1,647 సైబర్ క్రైమ్ కేసులు నమోదయ్యాయని దినపత్రిక తెలిపింది.

నేపాల్ దినపత్రిక ప్రకారం, నేపాల్ పోలీసు యొక్క సైబర్ బ్యూరో, హెూం వ్యవహా రాల మంత్రిత్వ శాఖ మరియు టిక్‌టాక్ ప్రతినిధులు గత వారం ప్రారంభంలో ఈ సమస్యను చర్చించారు. సాంకేతిక సన్నాహాలు పూర్తయిన తర్వాత నిషేధం విధింపు నిర్ణయం అమలు చేయబడుతుందని భావిస్తున్నారు. 'డైరెక్టివ్స్ ఆన్ ది ఆపరేషన్ ఆఫ్ సోషల్ నెట్‌వర్కింగ్ 2023'ని ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొద్ది రోజుల్లోనే తాజా నిర్ణయం వచ్చింది. కొత్త నిబంధన ప్రకారం, నేపాల్‌లో పనిచేస్తున్న సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు దేశంలో తమ కార్యాలయాలను ఏర్పాటు చేసుకోవాలి.

# సోమాలియాలో భారీ వర్షాలు

**- 31 మంది మృతి**



మొగదీషు: నిరంతర కుండపోత వర్షాల ఫలితంగా వినాశకరమైన వరదలు సోమాలియాలోని అనేక ప్రాంతాల్లో కనీసం 31 మంది ప్రాణాలను బలిగొన్నాయి. కెన్యా రెడ్‌క్రాస్ ప్రకారం, వరదల కారణంగా కెన్యాలో సోమవారం నాటికి 15 మంది మరణించారు. అక్టోబరు నుండి, వరదల వల్ల దాదాపు ఐదు లక్షల మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. వరదలు 12 లక్షల మందికి పైగా ప్రజల జీవితాలను అస్తవ్యస్తం చేశాయని సోమాలియా సమాచార మంత్రి దౌడ్ అవీస్ ఆదివారం రాజధాని మొగదిషులో విలేకరులతో అన్నారు. ముఖ్యంగా దక్షిణ సోమాలియాలోని గెడో ప్రాంతంలో పౌర మౌలిక సదుపాయాలకు విస్తృతమైన నష్టాన్ని కలిగించాయి. అదే సమయంలో కెన్యాలో, ఓడరేవు నగరం మొంబాసా మరియు ఈశాన్య కౌంటీలైన మాండెరా మరియు వాజీర్‌లు ఎక్కువగా ప్రభావితమయ్యాయి. యునైటెడ్ నేషన్స్ ఆఫీస్ ఫర్ ది కోఆర్డినేషన్ ఆఫ్ హ్యుమానిటేరియన్ అఫైర్స్ ఆఫ్రికన్ దేశాలలో వరదల ప్రభావాన్ని తగ్గించడంలో సహాయం చేయడానికి 25 మిలియన్ డాలర్లను అందించింది. ఇది "గణాంకంగా 100 సంవత్సరాలకు ఒకసారి మాత్రమే సంభవించే భారీ వరద సంఘటన" అని హెచ్చరించింది. సోమాలియాలోని దాదాపు 1.6 మిలియన్ల మంది ప్రజల జీవితాలు అస్తవస్థమయ్యాయి. వర్షాకాలంలో వచ్చే వరదల వల్ల డిసెంబరు వరకు 1.5 మిలియన్ హెక్టార్ల వ్యవసాయ భూమి నాశనమయ్యిందని యుఎన్ సంస్థ తెలిపింది.

## మంత్రివర్గం నుండి సుయేలా బేవర్మన్‌ను తొలగించిన రుషి సునాక్



**లండన్:** బ్రిటన్ ప్రధాని రుషి సునాక్ కీలక నిర్ణయం తీసుకున్నారు. తన మంత్రి వర్గం నుంచి ఇంటీరియర్ మినిస్టర్ సుయేలా బేవర్మన్‌ను తొలగించారు. కొద్ది రోజుల క్రితం లండన్‌లో జరిగిన పాలస్తీనా మద్దతుదారుల ర్యాలీని నియంత్రించడంలో పోలీసులు విఫలమయ్యారంటూ సుయేలా ఒక కథనం ప్రచురించారు. దీనిపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. ఆమె రాసిన కథనం పాలస్తీనా మద్దతుదారులను రెచ్చగొట్టేలా చేసిందని, దీని వల్లే వారు పెద్ద సంఖ్యలో రోడ్లపైకి వచ్చారని, ఆమెను వెంటనే పదవి నుంచి తొలగించాలని అనేకమంది డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో సుయేలాను పదవి నుంచి తొలగిస్తూ సోమవారం ప్రధాని సునాక్ నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు మాజీ ప్రధాని డేవిడ్ కామెరాన్‌కు మంత్రివర్గంలో చోటు కల్పిస్తారనే వార్తలు వినిపిస్తున్నాయి. బ్రిటన్ మంత్రి వర్గంలో సుయేలా సీనియర్ మంత్రి. గతంలో లిజ్ ట్రస్ ప్రభుత్వంలోనూ మంత్రిగా పని చేశారు. అప్పట్లో లిజ్ ట్రస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. అదే సమయంలో మైగ్రేషన్ అంశంపై అధికారిక పత్రాలకు సంబంధించి నియమ నిబంధనలు ఉల్లంఘించినందునందన మంత్రి పదవి నుండి తప్పుకున్నారు. ఆ తర్వాత రిషి సునాక్ ప్రధాని అయిన తర్వాత మళ్లీ ఆమెను తన మంత్రివర్గంలోకి తీసుకున్నారు. తాజా వివాదంతో సుయేలా మరోసారి మంత్రి పదవిని పోగొట్టుకున్నారు.

## న్యూయార్క్‌లో ఘనంగా దీపావళి ఉత్సవాలు

న్యూయార్క్ సిటీ: న్యూయార్క్ నగరం ఆదివారం దీపావళిని జరుపుకోవడంతో ఐకానిక్ ఎంపైర్ స్టేట్ బిల్డింగ్ నారింజ రంగులో వెలిగిపోయింది. న్యూయార్క్ నగర మేయర్ ఎరిక్ ఆడమ్స్ మరియు అంతర్జాతీయ వ్యవహారాల డిప్యూటీ కమీషనర్ దిలీప్ చౌహాన్ మాన్‌హటన్‌లోని పురాతన హిందూ దేవాలయమైన భక్తి సెంటర్‌లో హిందూ సమాజానికి చెందిన ప్రజలతో కలిసి లైట్ల పండుగను జరుపుకున్నారు. ఎరిక్ ఆడమ్స్ ప్రముఖ హిందూ పండుగ దీపావళిని న్యూయార్క్ నగరంలో పాఠశాలకు సెలవు దినంగా జూన్‌లో ప్రకటించారు. ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ అసోసియేషన్స్ న్యూయార్క్ న్యూజెర్సీ మరియు కనెక్టికట్‌లోని ట్రై-స్టేట్ ఏరియా, పండుగ కోసం ఐకానిక్ మాన్‌హటన్ భవనాన్ని ప్రకాశవంతం చేయడానికి ఎంపైర్ స్టేట్ బిల్డింగ్‌తో కలిసి పనిచేశాయి. దీపావళి శుభాకాంక్షలు! ఇది ఇక్కడ ఒక అందమైన అనుభవం, మరియు నేను దీపావళి సమయంలోనే కాకుండా సంవత్సరంలో ఏ సమయంలోనైనా ఎవరినైనా స్వాగతిస్తాను. ఇక్కడకు వచ్చి మీ శక్తిని పునరుద్ధరించుకోండి" అని న్యూయార్క్ సిటీ నగర మేయర్ ఎరిక్ ఆడమ్స్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రపంచానికి ఏదైనా సందేశం ఉందా అని అడిగినప్పుడు, "మన కాంతిని ప్రపంచం అంతటా వ్యాపింపజేయడం చాలా ముఖ్యం. దీపావళి రోజున మాత్రమే కాదు, అన్ని సమయాలలో" అని పేర్కొన్నారు. ఈ ఉత్సవంలో దాదాపు 1500 మంది దాకా పాల్గొన్నారు.



# గాజలో యుద్ధాన్ని ముగించాలి

**- 57 ముస్లీమ్ దేశాల డిమాండ్**



రియాద్: సౌదీ అరేబియాలోని 57-దేశాల ముస్లిం మరియు అరబ్ నాయకుల సమావేశం గాజాలో యుద్ధాన్ని ముగించాలని మరియు తక్షణమే మానవతా సహాయాన్ని అందించాలని వారి ప్రకటనలో పిలుపునిచ్చింది. ఇజ్రాయెల్ దాడులపై దర్యాప్తు ప్రారంభించాలని యుఎన్ ఆర్గాన్ అయిన ఇంటర్నేషనల్ కోర్ట్ ఆఫ్ జస్టిస్‌ను కూడా కోరారు. యుద్ధాన్ని "ఆత్మ రక్షణ అని పిలవలేము మరియు ఏ విధంగానూ సమర్థించలేము" అని అన్నారు. టైమ్స్ ఆఫ్ ఇజ్రాయెల్ యొక్క నివేదిక ప్రకారం, నాయకులు ఇజ్రాయెల్‌కు ఆయుధాల అమ్మకాలను నిలిపివేయాలని కూడా పిలుపునిచ్చారు మరియు గాజాను వెస్ట్ బ్యాంక్ నుండి వేరుగా ఉంచే సంఘర్షణకు భవిష్యత్తులో ఎటువంటి రాజకీయ పరిష్కారాన్నైనా తిరస్కరించారు. ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ మాట్లాడుతూ గాజాలో దాని "దౌర్జన్యాలకు" ముస్లిం దేశాలు ఇజ్రాయెల్ సైన్యాన్ని "ఉగ్రవాద సంస్థ" గా పేర్కొనాలని డిమాండ్ చేశారు.